మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ

# డ్రీమ్ టైమ్స్

తెలుగు దిన పత్రిక

ఆదివారం 18 -10-2026
పేజీలు: 8 వెల: రూ.2/-

సంపుటి:5 సంచిక 317

Published from Kurnool circulated all over Andhra Pradesh and Telangana All District

విలేకరులు కావలెను




తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా డ్రీమ్ టైమ్స్ దినపత్రికలో బ్యూరో, మండలాల రిపోర్టర్ గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతి ,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును

8500066609

## పాక్‌లో భూకంపం..

- పాకిస్తాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం
- భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ ప్రభావం
- సిమ్లా సమీపంలో 4.1 తీవ్రతతో ప్రకంపనలు
- తెల్లవారుజామున కొన్ని సెకన్ల పాటు కదిలిన భూమి
- రాంపూర్ ప్రాంతంలో భూకంప కేంద్రం గుర్తింపు
- భూమికి 10 కిలోమీటర్ల లోతులో కేంద్రం
- ప్రాణ, ఆస్తి నష్టం లేదని అధికారుల వెల్లడి
- మూడేళ్లలో హిమాచల్‌లో 67 భూకంపాలు



03

## వర్షార్పణమైన ఆఖరి టీ20..

- చిన్నస్వామి స్టేడియంలో వరుణుడి ఆటంకం
- తొలుత 9 ఓవర్లకు కుదింపు.. ఆపై మ్యాచ్ రద్దు
- భారత్ స్కోరు 7.4 ఓవర్లలో 118/5
- ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్.. 10 బంతుల్లో 30 పరుగులు
- సంజూ శాంసన్ 7 బంతుల్లో 16 పరుగులు
- శ్రేయస్ అయ్యర్ వేగంగా 22 పరుగులు
- నమన్ ధీర్ విధ్వంసం.. 6 బంతుల్లోనే 24 పరుగులు
- ఐదో టీ20 రద్దుతో 2--2తో ముగిసిన సిరీస్



03



## గెలిచి తీరాలి!

- ప్రతి మున్సిపాలిటీ, పంచాయతీలో కూటమి జెండా ఎగరాలి: సీఎం
- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ విజయం సాధించాలి
- నేతలంతా క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే
- సామాజిక సమీకరణాలతో అన్ని వర్గాలకూ ప్రాధాన్యం
- 11 మేయర్ స్థానాలు.. 11 సామాజిక వర్గాలకు కేటాయింపు
- ప్రజాభిప్రాయం, శ్రేణుల అభిప్రాయాల మేరకు అభ్యర్థుల ఎంపిక
- కూటమి పార్టీలన్నీ మిత్రధర్మాన్ని పాటించాలి
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అడ్డుకోవాలి
- గొడ్డలి పార్టీ కుట్రలను తిప్పికొట్టాలి: బాబు
- టీడీపీ నేతలతో టెలికాన్ఫరెన్స్

**అమరావతి,**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మున్సిపాలిటీ, పంచాయతీతోపాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గెలుపుపై ధీమాతో నిర్లక్ష్యంగా ఉండకుండా పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులంతా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. స్థానిక ఎన్నికల్లో 2024 ఎన్నికల ఫలితాల కంటే మెరుగైన ఓట్ల శాతం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో శనివారం

-మిగతా 3 లో

## ఇంటర్నెట్ వినియోగం పిల్లల

# ప్రాథమిక హక్కు

### పిల్లలను పూర్తిగా దూరం చేయడం సరికాదు

- హానికర కంటెంట్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత వేదికలదే
- నిషేధంతో సమస్య పరిష్కారం కాదన్న సుప్రీంకోర్టు
- మారుమూల పిల్లలకు చదువుకు ఇంటర్నెట్టే ఆధారం
- హానికర సమాచారాన్ని తొలగించేందుకు జాతీయ డేటాబేస్
- పిల్లల భద్రతకు ప్రత్యేక చర్యలు అవసరం
- ఇంటర్నెట్ హక్కుపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

పిల్లల భద్రత పేరుతో ఇంటర్నెట్‌కు వారిని పూర్తిగా దూరం చేయడం సరైన పరిష్కారం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పెద్దలతోపాటు పిల్లలకూ ఇంటర్నెట్‌ను వినియోగించే ప్రాథమిక హక్కు ఉందని పేర్కొంది. హానికర కంటెంట్ ఉందనే కారణంతో ఆన్‌లైన్ ప్రపంచానికి వారిని దూరం చేయడం కంటే, అలాంటి సమాచారాన్ని గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించింది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు చదువు, సమాచారం పొందేందుకు ఇంటర్నెట్ ప్రధాన ఆధారంగా ఉంటోందని గుర్తుచేసింది. సామాజిక మాధ్యమాలు సహా వివిధ ఆన్‌లైన్ వేదికల్లో పిల్లలకు హాని కలిగించే కంటెంట్‌ను గుర్తించి తొలగించేందుకు సమగ్ర జాతీయ డేటాబేస్ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ధర్మాసనం ప్రస్తావించింది.

డైనమిక్ బ్యూరో

ఇంటర్నెట్‌ను ఉపయోగించడం పెద్దలతో పాటు పిల్లలకూ ప్రాథమిక హక్కేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని 21, 19(1)(ఎ) అధికరణాల ప్రకారం ఈ హక్కు పిల్లలకూ వర్తిస్తుందని పేర్కొంది. పిల్లల భద్రత కోసం వారిని పూర్తిగా ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంచడం సరైన మార్గం కాదని అభిప్రాయపడింది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ కె.వి.నోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇంటర్నెట్‌లో పిల్లలకు హాని కలిగించే సమాచారం ఉంటున్న మాట వాస్తవమేనని కోర్టు పేర్కొంది. అయితే, అలాంటి సమాచారాన్ని గుర్తించి తొలగించడంలో

-మిగతా 3 లో





03

## అమెరికా ఒత్తిడికి తలొగ్గం!

- అణ్వాయుధాలు తయారు చేస్తున్నామన్న ప్రచారం పచ్చి అబద్ధం
- అమెరికా బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్న అధ్యక్షుడు పెజెష్కియాన్
- అణ్వాయుధాల అభివృద్ధిని గతంలోనే వ్యతిరేకించిన ఖమేనీ
- చర్చలకు ఎప్పుడూ సిద్ధమేనని ఇరాన్ ప్రకటన
- అమెరికా ఆంక్షలు మానవతా సూత్రాలకు విరుద్ధమని విమర్శ
- అమెరికా, ఇజ్రాయెల్ దాడులు అన్యాయమన్న ఇరాన్ అధ్యక్షుడు
- అర్మేనియా, జార్జియా నేతలతో సమావేశాల్లో ఇరాన్ వైఖరి వెల్లడి
- బలప్రయోగం మాని చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు



03

## ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలి

- రాష్ట్రంలో రాజ్యాంగం కుప్పకూలిందని వైసీపీ అధినేత ఆరోపణ
- ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందంటూ ఎక్స్‌లో పోస్టు
- స్థానిక ఎన్నికల్లో నామినేషన్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శ
- వైసీపీ అభ్యర్థులను చంద్రబాబు అడ్డుకుంటున్నారని ఆరోపణ
- కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్

: ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని, ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆరోపిస్తూ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని, తమ పార్టీ ఎంపీలు అభ్యర్థులకు మద్దతుగా వెళ్లకుండా నిరోధిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని ఆరోపించిన ఆయన, పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని 'ఎక్స్' వేదికగా కోరారు.

## ఎంపీ మిథున్‌రెడ్డి ఓ రౌడీ: మంత్రి సవిత



03

## శ్రీశైలంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### కూచిపూడి నృత్యం, భక్తి సంగీత విభావరి.. గ్రామోత్సవంలో జానపద కళల సందడి





**డ్రీమ్ టైమ్స్ । అక్టోబర్ 17, 2026**

శ్రీశైలం: శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. భక్తి సంగీతం, శాస్త్రీయ నృత్యం, సంప్రదాయ జానపద కళారూపాలతో శ్రీశైలం ఆధ్యాత్మిక వాతావరణం మరింత శోభాయమానంగా మారింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్య కళారాధన వేదికపై పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన గాయత్రి డాన్స్ అకాడమీ కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనంతరం ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన శ్రీ టి. బాలయోగి, వారి బృందం నిర్వహించిన భక్తి సంగీత విభావరి భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. ఇదే సమయంలో శ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామివార్ల గ్రామోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు సంప్రదాయ జానపద కళారూపాలను ప్రదర్శించారు. నాదస్వరం, కేరళ చండీ మేళం, కొమ్ము, కోయ నృత్యం, థయ్యం, విళక్కు, స్వాగత నృత్యం, కోలాటం వంటి కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాజభటుల వేషాలు, జానపద పగటి వేషాలు, అశ్వ ప్రదర్శన, డమరుకం, చిడతలు, శంఖనాదం, పిల్లనగ్రోవి, జేగంట, కంచుడోలు, చెక్కభజన, అమ్మవారి వేషధారణ, తప్పెట చిందు, డోలు విన్యాసం, వీరభద్ర డోలు కుణిత, కన్నడ జానపద కార్యక్రమాలు గ్రామోత్సవానికి ప్రత్యేక కళను తీసుకొచ్చాయి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే

-మిగతా 3 లో

## శ్రీశైలంలో వైభవంగా ఏడవ రోజు దసరా మహోత్సవాలు

### కాళరాత్రి అలంకారంలో భ్రమరాంబాదేవి.. నేడు గజవాహనసేవ

**డ్రీమ్ టైమ్స్ । అక్టోబర్ 17, 2026 శ్రీశైలం:** శ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామివార్ల క్షేత్రమైన శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం అమ్మవారికి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రాతఃకాల పూజలతో పాటు విశేష కుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారాలు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానాలు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు నిర్వహించారు. అదేవిధంగా స్వామివారికి రుద్రహోమం, రుద్రయాగాంగ జపాలు, రుద్ర పారాయణలు జరిపించారు.

**కాళరాత్రి స్వరూపంలో అమ్మవారు**

నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏడవ రోజున శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని కాళరాత్రి స్వరూపంలో అలంకరించనున్నారు. నవదుర్గలలో ఏడవ రూపమైన కాళరాత్రిదేవి నల్లని దేహఛాయతో, విరబోసిన కేశాలతో, రౌద్రరూపంలో దర్శనమిస్తుంది. నాలుగు చేతులను కలిగిన అమ్మవారు కుడివైపు






అభయహస్తం, వరదముద్రను, ఎడమవైపు ఖడ్గం, లోహకంటకాన్ని ధరించి ఉంటారు. అమ్మవారి రూపం రౌద్రంగా ఉన్నప్పటికీ భక్తులకు శుభఫలితాలను ప్రసాదిస్తుందని విశ్వసిస్తారు. అందుకే ఆమెను శుభంకరి అని కూడా పిలుస్తారు. కాళరాత్రిదేవిని ఆరాధించడం వల్ల భయాలు తొలగి శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

**భక్తిశ్రద్ధలతో కుమారీపూజలు**

దసరా మహోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ నిర్వహిస్తున్న కుమారీపూజలకు విశేష ప్రాధాన్యత ఉంది. రెండు నుంచి పది సంవత్సరాల వయస్సు గల బాలికలను అమ్మవారి స్వరూపాలుగా భావించి పూలు, పండ్లు, నూతన వస్త్రాలు సమర్పించి పూజిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో కుమారీపూజ ఒక ముఖ్యమైన సంప్రదాయంగా కొనసాగుతోంది.

**నేడు గజవాహనసేవ**

దసరా మహోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ స్వామిఅమ్మవార్లకు గజవాహనసేవ నిర్వహించనున్నారు. ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి గజవాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు నిర్వహిస్తారు. అదేవిధంగా సాయంకాలం జపాలు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీహోమం జరగనున్నాయి. రాత్రి 9 గంటల నుంచి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థానసేవ, సువాసినీపూజలు నిర్వహించనున్నారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా శ్రీశైల దేవస్థానం దసరా మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## నితీశ్ కోసం తొమ్మిది హత్యలు చేశా

జేడీయూ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు



**పాట్నా: అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
బీహార్‌లో జేడీయూ ఎమ్మెల్యే అనంత్‌కుమార్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి రాష్ట రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించారు. మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కోసం తొమ్మిది మంది ప్రాణాలు తీశానని ప్రకటించిన ఆయన కొద్ది సేపటికే యూటర్న్ తీసుకున్నాడు. మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఆ వ్యాఖ్యలు చేసినట్టు పేర్కొన్నాడు. 'నితీశ్ కోసం చేసిన తొమ్మిది హత్యల్లో నేనే సూత్రధారిగా వ్యవహరించాను' అంటూ ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని జేడీయూ పేర్కొంది. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో తన రాజకీయ విరోధి నీరజ్ కుమార్‌ను పార్టీ రంగంలోకి దింపడంతో ఆగ్రహంతో ఆయన ఈ ఆరోపణలు చేశాడు.'నితీశ్ కుమార్‌తో నాకు చాలాకాలంగా పరిచయం ఉంది. అతనికి సహాయం చేయడం కోసం నేను తొమ్మిది హత్యలకు కారణమయ్యాను. ఆయన తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి కష్టాలు పడుతున్న సమయంలో ఆయనకు సహాయంగా ఉన్నాను' అని అనంత్‌కుమార్ తెలిపారు. ' తొమ్మిది హత్యలు చేసినట్టు సింగ్ ఒప్పుకున్నాడు. అయితే తర్వాత పార్టీ ఒత్తిడో, కేంద్రం బలవంతం మీదో ఆయన తన ప్రకటనను వాపసుతీసుకోవచ్చు. అంతమాత్రాన కరుడుగట్టిన క్రిమినల్ గ్యాంగులతో అంటకాగుతూ నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా పాలన సాగించిన విషయం నిజం కాకుండా పోతుందా?' అని ఆర్జేడీ నేత శక్తి సింగ్ యాదవ్ ప్రశ్నించారు.

## ఆరు నెలల్లోపు పిల్లల ఆహారంలో వీటిని కలుపొద్దు



**న్యూఢిల్లీ: అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
ఆరు నెలల్లోపు వయసున్న పిల్లలకు సంబంధించిన ఆహార ఉత్పత్తుల్లో ఫ్రక్టోజ్ , సుక్రోజ్ లను కలుపొద్దని 'భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ ' ప్రతిపాదించింది. ఈ మేరకు 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్స్ ఫర్ ఇన్‌ఫాంట్ న్యూట్రిషన్) రెగ్యులేషన్స్ యాక్ట్ 2020' కి సవరణ ముసాయిదాను ప్రచురించింది. పసితనంలోనే అదనపు చక్కెరలు తీసుకోవడాన్ని తగ్గించడం ద్వారా శిశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం, పోషకాహార భద్రతను బలోపేతం చేయడమే ఈ ప్రతిపాదనల లక్ష్యమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ తెలిపింది. బిడ్డ ఎదుగుదలకు మొదటి ఆరు నెలలు ఎంతో కీలకమని, ఈ వయసు వారికి అవసరమైన పోషకాలు అందించేలా సంబంధిత ఆహార ఉత్పత్తుల్లో ఫ్రక్టోజ్, సుక్రోజ్‌లను కలపకుండా చూసేలా ఈ ప్రతిపాదనలను రూపొందించారని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలనే ప్రభుత్వ సిఫార్సులను ప్రోత్సహించేందుకూ ఈ చర్యలు తోడ్పడతాయని పేర్కొన్నది. బాల్యంలోనే ఊబకాయం, సంబంధిత ఆరోగ్య సవాళ్లను అరికట్టడం కూడా ఈ ప్రతిపాదనల ఉద్దేశమని వెల్లడించింది. అదేవిధంగా ముసాయిదా ప్రతిపాదనలపై 60 రోజుల్లోపు అభ్యంతరాలను, సూచనలను సమర్పించవచ్చని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖ పేర్కొన్నది.

## నిరసన హక్కు నేరమైపోయింది

ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోయారు

కేంద్రం తీరును ఖండించిన ఎంపీ కపిల్ సిబల్



**న్యూఢిల్లీ: అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
దేశంలో నిరసన తెలపడం నేరమైపోయిందని.. నిరసన తెలిపే ప్రజల హక్కును సుప్రీంకోర్టు రక్షిస్తుందన్న నమ్మకం తనకు ఉన్నదని రాజ్యసభ స్వతంత్ర ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన స్థలిగా కేంద్రం డీ నోటిఫై చేయడంపై ఆయన ఈ విధంగా స్పందించారు. శనివారం ఆయన ఒక ఆన్‌లైన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. తీవ్ర నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు, ప్రభుత్వ పెట్టుబడులు తగ్గడం వల్ల ప్రజలు కేంద్ర ప్రభుత్వంపై విశ్వాసాన్ని కోల్పోయారని.. ఈ సర్కార్ ఎంత త్వరగా అధికారం నుంచి దిగిపోతే, దేశానికి అంత మంచిదని వ్యాఖ్యానించారు. యువత చేపట్టిన నిరసనల వల్ల ప్రభుత్వానికి ఏం ప్రమాదం పొంచి ఉందని ప్రశ్నించారు. ఎన్నికల వ్యవస్థలు కేంద్రీకృతం కావడం వల్ల 2024లో ఓటర్ల జాబితాను తారుమారు చేశారని ఆయన ఆరోపించారు.

# అక్కడ కూర్చొని ధర్నా చేస్తాం'..

### ఢిల్లీ హైకోర్టు సమీపంలో రోడ్డు పనుల్లో జాప్యంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ: అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
దేశ రాజధానిలోని ఢిల్లీ హైకోర్టు సమీపంలో రహదారి భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో జాప్యంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధికారులు తగిన చర్యలు చేపట్టకపోతే హైకోర్టు ప్రధాన ద్వారం వద్ద తామే స్వయంగా కూర్చొని ధర్నా చేస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. (ఔఆశ్రీశ్రీ రాఠ్ రాఅ ఐష్ఘుతీఋ) ఢిల్లీ హైకోర్టు సమీపంలోని మధుర రోడ్డు కూడలి వద్ద రహదారి భద్రత, సరైన ట్రాఫిక్ నిర్వహణ లేకపోవడం, పాదచారుల భద్రతా పరమైన సమస్యలపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం దీనిపై విచారణ జరిపింది.కాగా, ఒక కమిటీ ఈ సమస్యను



పరిశీలిస్తున్నదని, ఉన్నతాధికారులతో తాను చర్చించానని కేంద్ర ప్రభుత్వం తరుపున అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే ఉన్నత స్థాయి కమిటీ అవసరమేమిటని కోర్టు ప్రశ్నించింది. సమస్యను ఖచ్చితంగా గుర్తించి, పరిష్కారాన్ని కనుగొనేందుకు 'అమికస్ క్యూరీ' (కోర్టుకు సహాయం చేసే వ్యక్తి)ని భాగస్వామిగా చేయాలని సూచించింది. అధికారులు కమిటీ చర్చలకే పరిమితం కాకుండా, తదుపరి విచారణకు ముందే అవసరమైన క్షేత్రస్థాయి పనులను పూర్తి చేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు గడువులోగా అధికారులు స్పష్టమైన పరిష్కారాన్ని అమలు చేయడంలో విఫలమైతే, ఏఎస్‌జీతో పాటు ప్రధాన కార్యదర్శి కూడా కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. నవంబర్ 25లోపు తగిన చర్యలు చేపట్టకపోతే, తామే స్వయంగా హైకోర్టు ప్రధాన ద్వారం వద్ద 'ధర్నా' చేస్తామని పేర్కొంది. 'ఒకవేళ మీరు ఈ పని పూర్తి చేయకపోతే, మేమిద్దరం (సుప్రీంకోర్టు ధర్మాసనంలోని న్యాయమూర్తులు) ఢిల్లీ హైకోర్టు ప్రధాన ద్వారం వద్ద కూర్చుంటాం. పని పూర్తయ్యే వరకు అక్కడి నుంచి మేం కదలబోము, ఇంటికి కూడా వెళ్లము. ఇది ఖాయం. మిమ్మల్ని కూడా ఇంటికి వెళ్లనివ్వం' అని ధర్మాసనం సరదాగా వ్యాఖ్యానించింది. ఢిల్లీలో ప్రస్తుతం వివిధ అంశాలపై అనేక నిరసనలు జరుగుతున్న తరుణంలో, సుప్రీంకోర్టు చేసిన ఈ వ్యాఖ్య ప్రాధాన్యత సంతరించుకున్నది.

## భారత్‌పై 100 శాతం సుంకాలు నిలిపివేసిన ట్రంప్



**వాషింగ్టన్, అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
రష్యా నుంచి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేసే భారత్ సహా ఇతర దేశాలపై 100 శాతం సుంకాలను విధించేందుకు వీలు కల్పించే చట్టాలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. అమెరికా ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన యూఎస్ కాంగ్రెస్‌కు తెలిపారు. సుంకాలు విధించే ఈ బిల్లుకు సెప్టెంబర్ 18న ట్రంప్ ఆమోదం తెలిపి, సంతకం చేసినప్పటికీ సుంకాలు స్వయంచాలకంగా అమలులోకి రాలేదు. ఈ చట్టం అమలుకు ముందు 12 నెలల కాలంలో రష్యా నుంచి అత్యధిక మొత్తంలో ముడిచమురు, న్యాచురల్ గ్యాస్‌ను దిగుమతి చేసుకునే ఐదు దేశాలు చట్టం అమలులోకి వచ్చిన 30 రోజుల తర్వాత కూడా వాటిని దిగుమతి చేసుకుంటే 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రతిపాదించారు.

## రాంలీలా మైదానంలో నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ ర్యాలీ..

-అనుమతించిన పోలీసులు

**న్యూఢిల్లీ: అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**



ఢిల్లీలోని ప్రతిష్టాత్మక రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ చేపట్టనుంది. నవంబర్ 1న ర్యాలీ నిర్వహించనుంది. ఇందుకోసం ఢిల్లీ పోలీసులు కాంగ్రెస్ పార్టీకి అనుమతిపత్రం మంజూరు చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు, సర్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఇండియా బ్లాక్ కూటమి ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో కూడా ఆందోళనల సరళిపై నిర్ణయం తీసుకున్నారు.దీనిలో భాగంగా ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికను ఆందోళనల చేసే ప్రదేశాల నుంచి తొలగించిన సంగతి తెలిసిందే. దీంతో రాంలీలా మైదానంలో ర్యాలీ నిర్వహించాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఇందుకోసం అనుమతి కోరుతూ ఢిల్లీ పోలీసులను కాంగ్రెస్ పార్టీ ఆశ్రయించింది. వారి వినతిని పరిశీలించిన పోలీసులు.. నవంబర్ 1న ర్యాలీ నిర్వహించుకునేందుకు అనుమతించారు. శనివారం నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇచ్చారు. అక్టోబర్ 25 నుంచి నవంబర్ 3 వరకు ఏ రోజైనా ర్యాలీ నిర్వహించుకోవచ్చని కాంగ్రెస్ పార్టీకి సూచించారు. దీంతో నవంబర్ 1న ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ ర్యాలీ కోసం ఢిల్లీ పోలీసులు నిర్వాహకులతోపాటు ట్రాఫిక్ పోలీసులు, ఇతర వ్యవస్తలతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. ట్రాఫిక్ మళ్లించాల్సి ఉంటుంది. శాంతి భద్రతలను కాపాడాలి. ఈ నేపథ్యంలో అన్నీ పరిశీలించిన పోలీసులు.. నిబంధనలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీకి అనుమతించారు. సేవ్ డెమొక్రసీ పేరుతో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ చేపట్టే అవకాశం ఉంది. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రమే పాల్గొంటారా.. లేక ఇండియా బ్లాక్ కూటమి నేతలంతా పాల్గొంటారా అనే అంశంలో స్పష్టత రావాల్సి ఉంది.

## కాలువలో పడ్డ టెంపో ట్రావెలర్

రాజస్థాన్‌లో 8 మంది మృతి

**భోపాల్: అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**



మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాకు చెందిన 8 మంది రాజస్థాన్‌లోని కోటా జిల్లాలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్ వేపై ప్రయాణిస్తున్న టెంపో ట్రావెలర్ రోడ్డు నుంచి పక్కకు జరిగి కాలువలోకి పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మరో 15 మంది గాయపడ్డారు. ఎమర్జెన్సీ సిబ్బంది క్రేన్ల సాయంతో బాధితులను బయటకు తీశారు. బాధితులు శిఖర్ జిల్లాలోని ఖటు శ్యామ్ మందిరాన్ని దర్శించుకొనేందకు వెళుతున్నట్టు తెలిసింది. డ్రైవర్ కునుకు తీయ డం వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని గాయపడిన అన్షిక తెలిపారు.

## భారతీయులకు ట్రంప్ మరో షాక్

-వర్క్ పర్మిట్ పొడిగింపు రద్దు



**న్యూయార్క్ అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
భారతీయులతో పాటు ప్రపంచ దేశాలకు చెందిన లక్షలాది మందికి అమెరికా మరో షాక్ ఇచ్చింది. దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న సమయంలో ఉద్యోగం కోల్పోకుండా రక్షణ కల్పిస్తున్న 540 రోజుల ఆటోమేటిక్ వర్క్ పర్మిట్ పొడిగింపు రూల్‌ను రద్దు చేస్తున్నట్టు యూఎస్ సిటిజెన్ షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ప్రకటించింది. దీంతో హెచ్-4 వీసా కలిగిన జీవిత భాగస్వాములు, హెచ్-1బీ వీసా కలిగిన భారతీయుల భాగస్వాములు ఇబ్బంది పడతారు. వర్క్ పర్మిట్ రద్దు అయితే వారు ఉద్యోగం చేయడానికి వీలుండదు. గతేడాది అక్టోబర్ 30 తర్వాత రెన్యువల్ దరఖాస్తులు సమర్పించిన వారికి ఈ కొత్త నిబంధనలు వర్తిస్తాయి. అయితే ఎఫ్-1 స్టెమ్ విద్యార్థులకు మాత్రం 180 రోజుల ఆటోమేటిక్ పొడిగింపు కొనసాగుతుందని యూఎస్ స్పష్టం చేసింది.

## ఐదుగురి ప్రాణం తీసిన నూడుల్స్, టీ!



**ముంబై : అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
గ్రేటర్ నోయిడాలో ఘోర విషాదం నెలకొంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతున్నది. రబూపురా ప్రాంతం నగ్లా శ్రీ పదమ్ గ్రామానికి చెందిన మహేశ్ (37), ఆయన భార్య లలిత (35), వారి పిల్లలు లడ్డూ (11), మిష్టి (7), సాక్షత్ (3) శనివారం ఉదయం మృతిచెందారు. పోలీసులు, వైద్య సిబ్బంది అక్కడకు చేరుకుని పరిశీలించారు. రాత్రి భోజనంలో ఐదుగురూ నూడుల్స్ తిని తర్వాత టీ తాగారని మహేశ్ తల్లి చెప్పారు. రెండూ కలిపి తీసుకోవడం వల్లే ఫుడ్ పాయిజన్ అయ్యి చనిపోయారేమో అని పోలీసులు అంచనా వేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించారు. పరీక్షల నివేదికల్లో అసలు కారణాలు ఏంటనేది తెలుస్తుంది.

## అద్వానీకి ఛాతీలో ఇన్ఫెక్షన్ దవాఖానలో చేరిక



**న్యూఢిల్లీ: అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీ(98) ఛాతీలో ఇన్ఫెక్షన్ కారణంగా శుక్రవారం రాత్రి న్యూఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో దవాఖానలో చేరారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు తెలిపారు. ఆయనకు అవసరమైన వైద్య పరీక్షలు చేస్తున్నట్టు, ఆయన ఆరోగ్యాన్ని ఒక వైద్యుల బృందం పర్యవేక్షిస్తున్నట్టు దవాఖాన అధికారులు తెలిపారు. వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యల కారణంగా ఈ సంవత్సరం మే నెలలో అద్వానీ ఇదే దవాఖానలో చికిత్స పొందారు. డిసెంబర్ 2024లోనూ ఆయన కొన్ని రోజులు ఐసీయూలో ఉన్నారు.

# పాక్‌లో భూకంపం..

-పాకిస్తాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం
-భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ ప్రభావం
-సిమ్లా సమీపంలో 4.1 తీవ్రతతో ప్రకంపనలు
-తెల్లవారుజామున కొన్ని సెకన్ల పాటు కదిలిన భూమి
-రాంపూర్ ప్రాంతంలో భూకంప కేంద్రం గుర్తింపు
-భూమికి 10 కిలోమీటర్ల లోతులో కేంద్రం
-ప్రాణ, ఆస్తి నష్టం లేదని అధికారుల వెల్లడి
-మూడేళ్లలో హిమాచల్‌లో 67 భూకంపాలు



న్యూఢిల్లీ
పాకిస్తాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు సమాచారం. దీని ప్రభావంతో భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లోనూ ప్రకంపనలు నమోదైనట్లు కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతానికి ఈ ఘటన వల్ల ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు.
మరోవైపు, శనివారం తెల్లవారుజామున హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లా సమీపంలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైంది. రాష్ట్ర రాజధాని సిమ్లాకు సుమారు 130 కిలోమీటర్ల దూరంలోని రాంపూర్ ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. జాతీయ భూకంప శాస్త్ర కేంద్రం వివరాల ప్రకారం.. ఉదయం 4.36 గంటల సమయంలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. భూకంప కేంద్రం భూమికి 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్రకంపనల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ వెల్లడించింది. కొండ ప్రాంతమైన హిమాచల్‌లో తరచూ భూకంపాలు సంభవిస్తుండటంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గత ఆగస్టు 26న కూడా సిమ్లాలో స్వల్ప ప్రకంపనలు నమోదయ్యాయి. అధికారిక సమాచారం ప్రకారం.. గత మూడేళ్లలో హిమాచల్‌ప్రదేశ్‌లో 67 భూకంపాలు సంభవించాయి. వీటి కారణంగా సుమారు రూ.7.05 లక్షల మేర ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

# వర్షార్పణమైన ఆఖరి టీ20..

**-చిన్నస్వామి స్టేడియంలో వరుణుడి ఆటంకం**
**-తొలుత 9 ఓవర్లకు కుదింపు.. ఆపై మ్యాచ్ రద్దు**
**-భారత్ స్కోరు 7.4 ఓవర్లలో 118/5**
**-ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్.. 10 బంతుల్లో 30 పరుగులు**
**-సంజూ శాంసన్ 7 బంతుల్లో 16 పరుగులు**
**-శ్రేయస్ అయ్యర్ వేగంగా 22 పరుగులు**
**-నమన్ ధీర్ విధ్వంసం.. 6 బంతుల్లోనే 24 పరుగులు**
**-ఐదో టీ20 రద్దుతో 2--2తో ముగిసిన సిరీస్**



బెంగళూరు:
భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన ఐదో టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. తొలుత వర్షం అంతరాయంతో మ్యాచ్‌ను 9 ఓవర్లకు కుదించినప్పటికీ, భారత ఇన్నింగ్స్ కొనసాగుతున్న సమయంలో మరోసారి వాన పడింది. ఎంతకీ వర్షం తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2--2తో సమమైంది. షెడ్యూల్ ప్రకారం రాత్రి 7 గంటలకు ప్రారంభం కావాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా ఆలస్యమైంది. టాస్ గెలిచిన వెస్టిండీస్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌తో భారత వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ దాదాపు నాలుగేళ్ల తర్వాత భారత తుది జట్టులోకి తిరిగి వచ్చినట్లు సమాచారం. తక్కువ ఓవర్ల మ్యాచ్‌లో భారత్ బ్యాటర్లు ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. ఓపెనర్ అభిషేక్ శర్మ 4 బంతుల్లో 6 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 10 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 30 పరుగులు సాధించాడు. సంజూ శాంసన్ 7 బంతుల్లో 16 పరుగులు చేయగా, శ్రేయస్ అయ్యర్ 14 బంతుల్లో 22 పరుగులు చేశాడు. నమన్ ధీర్ కూడా మెరుపు బ్యాటింగ్‌తో అలరించాడు. తాను ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన అతడు, ఆ తర్వాతా భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. వర్షం కారణంగా ఆట నిలిచిపోయే సమయానికి 6 బంతుల్లో 3 సిక్సర్లు, ఒక ఫోర్‌తో 24 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అప్పటికి భారత్ 7.4 ఓవర్లలో 5 వికెట్లకు 118 పరుగులు చేసింది. అయితే వాన తగ్గకపోవడంతో మ్యాచ్ కొనసాగించే అవకాశం లేకపోయింది. ఫలితం తేలకుండానే ఆఖరి టీ20 ముగియడంతో ఇరు జట్లు సిరీస్‌ను సమంగా పంచుకున్నాయి.

# గెలిచి తీరాలి!



నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు మాట్లాడారు. అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇచ్చామని, జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకూ అవకాశాలు కల్పించామని తెలిపారు. టీడీపీ పోటీ చేస్తున్న 11 మేయర్ స్థానాలను 11 వేర్వేరు సామాజిక వర్గాలకు కేటాయించినట్లు వివరించారు.
ప్రజాభిప్రాయంతోపాటు పార్టీ శ్రేణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేశామని చంద్రబాబు చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణలో 50 శాతానికి పైగా మద్దతు ఉన్నవారికి ప్రాధాన్యం ఇచ్చామని, కొందరు అభ్యర్థులకు 80 శాతానికి మించి మద్దతు లభించిందని పేర్కొన్నారు. సీట్లు దక్కని ఆశావహులకు ఎంపిక వెనుక ఉన్న కారణాలను వివరించి, వారిని పార్టీ విజయానికి కృషి చేసేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.
కూటమి పార్టీలన్నీ పరస్పర గౌరవంతో, మిత్రధర్మాన్ని పాటిస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని సీఎం పిలుపునిచ్చారు. పార్టీని బలోపేతం చేయడంతోపాటు కూటమిని మరింత పటిష్ఠం చేసుకోవడం కూడా ముఖ్యమని చెప్పారు. ఒకట్రెండు చోట్ల తలెత్తిన సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని నేతలకు సూచించారు.
ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా 'గొడ్డలి పార్టీ' వ్యవహరిస్తోందని చంద్రబాబు ఆరోపించారు. ఆ పార్టీ చర్యలను నిశితంగా గమనిస్తూ, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఇలాంటి చర్యలను సమర్థంగా ఎదుర్కొంటూ స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# అమెరికా ఒత్తిడికి తలొగ్గం!

**-అణ్వాయుధాలు తయారు చేస్తున్నామన్న ప్రచారం పచ్చి అబద్ధం**
**-అమెరికా బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్న అధ్యక్షుడు పెజెష్కియాన్**
**-అణ్వాయుధాల అభివృద్ధిని గతంలోనే వ్యతిరేకించిన ఖమేనీ**
**-చర్చలకు ఎప్పుడూ సిద్ధమేనని ఇరాన్ ప్రకటన**
**-అమెరికా ఆంక్షలు మానవతా సూత్రాలకు విరుద్ధమని విమర్శ**
**-అమెరికా, ఇజ్రాయెల్ దాడులు అన్యాయమన్న ఇరాన్ అధ్యక్షుడు**
**-అర్మేనియా, జార్జియా నేతలతో సమావేశాల్లో ఇరాన్ వైఖరి వెల్లడి**
**-బలప్రయోగం మాని చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు**



యెరెవాన్
తాము అణ్వాయుధాలను తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా అమెరికా ఒత్తిడికి తలొగ్గబోమని తేల్చిచెప్పారు. అణ్వాయుధాల అంశంపై ఇరాన్ వైఖరిలో మార్పు లేదని పేర్కొన్నారు. జీవవైవిధ్య సదస్సు సందర్భంగా అర్మేనియా రాజధాని యెరెవాన్‌లో జార్జియా ప్రధాని ఇరాక్లీ కొబాఖిడ్జేతో జరిగిన సమావేశంలో పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. అణ్వాయుధాల అభివృద్ధిని నిషేధిస్తూ ఇరాన్ మాజీ సుప్రీం నేత అలీ ఖమేనీ గతంలో స్పష్టమైన వైఖరి తీసుకున్నారని గుర్తుచేశారు. తమ దేశం చర్చలకు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, అయితే బలవంతపు చర్యలకు అంగీకరించబోమని చెప్పారు. అమెరికా విధిస్తున్న ఆంక్షలు మానవతా సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని పెజెష్కియాన్ విమర్శించారు. ఇరాన్‌పై ఇటీవల అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడులను అన్యాయమైన, అమానవీయ చర్యలుగా అభివర్ణించారు. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యాన్ని తాము వ్యతిరేకిస్తామని జార్జియా ప్రధాని కొబాఖిడ్జే ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్మేనియా ప్రధాని నికోల్ పషిన్యాన్‌తో జరిగిన మరో సమావేశంలోనూ పెజెష్కియాన్ అమెరికా విధానాలపై విమర్శలు చేశారు. ఇరాన్ లొంగిపోదనే వాస్తవాన్ని వాషింగ్టన్ గుర్తించాలని అన్నారు. అమెరికా ఆంక్షలు ఇరాన్‌తోపాటు ఇతర దేశాలకూ సమస్యలు సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. ఇదే విధానాన్ని కొనసాగిస్తే ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బలప్రయోగానికి బదులుగా తర్కబద్ధమైన చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికాకు పిలుపునిచ్చారు.

# ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలి



అమరావతి,
ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని, ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆరోపించారు. పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా కోరారు.
గత రెండు రోజులుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకుంటున్నారని జగన్ ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ పార్టీ అభ్యర్థులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కూడా లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను ముఖ్యమంత్రి దెబ్బతీస్తున్నారని జగన్ విమర్శించారు. కూటమి నేతలకు హింసకు పాల్పడేందుకు అనుమతి ఇచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా వెళ్లేందుకు తమ పార్టీ ఎంపీలను సైతం అనుమతించడం లేదని పేర్కొన్నారు.
ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని జగన్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్లకు అడ్డంకులు ఎదురవుతున్నాయన్న వైసీపీ ఆరోపణలపై అధికార పక్షం స్పందనతోపాటు, సంబంధిత అధికారుల వివరణ వెలువడాల్సి ఉంది.

## శ్రీశైలంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మొదటి తరువాయి







ఈ కళారూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దసరా మహోత్సవాల్లో భక్తి కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కళలకు ప్రాధాన్యం కల్పించడం ద్వారా శ్రీశైల దేవస్థానం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు సంప్రదాయ కళా వైభవాన్ని అందించింది.

# ఇంటర్నెట్ వినియోగం పిల్లల ప్రాథమిక హక్కు

మొదటి తరువాయి



ఆన్‌లైన్ వేదికలు విఫలమవుతున్నాయనే కారణంతో పిల్లలకు ఇంటర్నెట్‌ను నిరాకరించలేమని తెలిపింది. నిషేధం విధించినా పిల్లలు ఇంటర్నెట్ వినియోగాన్ని పూర్తిగా ఆపరని, నియంత్రణ లేని ఇతర వెబ్‌సైట్ల వైపు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని పిల్లలకు చదువు, సమాచారం పొందేందుకు ఇంటర్నెట్ ప్రధాన ఆధారంగా ఉంటోందని ధర్మాసనం గుర్తుచేసింది. అందువల్ల పిల్లలను ఆన్‌లైన్ ప్రపంచానికి దూరం చేయడం కంటే, వారిని ప్రమాదాల నుంచి రక్షించే చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొంది. సామాజిక మాధ్యమాలు సహా వివిధ ఆన్‌లైన్ వేదికల్లో హానికర సమాచారాన్ని గుర్తించి తొలగించేందుకు సమగ్ర జాతీయ డేటాబేస్‌ను రూపొందించాలని సూచించింది.

# సీఈసీని తొలగించాలి.. బ్యాలెట్ పద్ధతిని తేవాలి!



చెన్నై
కేంద్ర ఎన్నికల సంఘం, ఎన్నికల నిర్వహణ తీరుపై తమిళనాడులోని ప్రతిపక్ష డీఎంకే అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) స్థానంలో తిరిగి బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ తీర్మానాలు ఆమోదించింది.
శనివారం ఉదయం 11 గంటలకు చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన పార్టీ పార్లమెంటరీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ భేటీలో ఎన్నికల సంస్కరణలు, ఎన్నికల సంఘం పనితీరు తదితర అంశాలపై చర్చించి నాలుగు తీర్మానాలను ఆమోదించినట్లు పార్టీ వెల్లడించింది.
ఎన్నికల నిర్వహణలో సీఈసీ విఫలమయ్యారని ఆరోపిస్తూ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని తొలి తీర్మానంలో డిమాండ్ చేసింది. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని పేర్కొన్న పార్టీ.. వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించింది. అయితే అవకతవకలకు సంబంధించిన నిర్దిష్ట వివరాలను పార్టీ ప్రకటనలో వెల్లడించలేదు. రాష్ట్రపతికి అందించే వినతిపత్రంలో వాటిని వివరించే అవకాశం ఉందని సమాచారం.
విద్యార్థి సంఘాలు నిర్వహిస్తున్న నిరసనలకు మద్దతు తెలుపుతూ మరో తీర్మానాన్ని ఆమోదించింది. కాంగ్రెస్, అధికార టీవీకే పార్టీల ద్వంద్వ వైఖరిని ఖండిస్తూ ఇంకో తీర్మానం చేసింది. అయితే ఈ అంశాల్లో ఆయా పార్టీలు అనుసరిస్తున్న వైఖరికి సంబంధించిన వివరాలను డీఎంకే ప్రకటనలో స్పష్టంగా పేర్కొనలేదు. ఎన్నికల ప్రక్రియలో సంస్కరణలు తీసుకురావాలని రాష్ట్రపతిని కోరుతూ నాలుగో తీర్మానం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## విద్యార్థుల ఆందోళనతో అట్టుడికిన ఫ్రాన్స్




పారిస్
విద్యార్థుల ఆందోళనలతో ఫ్రాన్స్ మరోసారి అట్టుడికింది. విద్యావ్యవస్థలో సంస్కరణలు తేవాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా విద్యార్థులు చేస్తున్న ఆందోళన విధ్వంసానికి దారితీసింది. పారిస్‌లో ఒక కారు, దుకాణానికి నిప్పంటించారు. హుడీలు, మాస్కులు ధరించి పోలీసులపై బాణసంచా, ఇతర వస్తువులను విసురుతున్న ఆందోళనకారులను చెదరగొట్టడానికి పోలీసులు టియర్ గ్యాస్, జల గోళాలను ప్రయోగించారు. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో కూడా పెరుగుతున్న జీవన వ్యయాలకు నిరసనగా, విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా పౌరులు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

## ఎంపీ మిథున్‌రెడ్డి ఓ రౌడీ: మంత్రి సవిత



పెనుకొండ టౌన్,
పుంగనూరు ఎంపీ మిథున్‌రెడ్డి రౌడీలా వ్యవహరిస్తున్నారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. 'ఎంపీ మిథున్‌రెడ్డి ఓ రౌడీ. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గొడ్డలి పార్టీకి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు అడి గే నైతిక విలువల్లేవు. ఓటమి భయంతోనే జగన్, గొడ్డలి పార్టీ నాయకులు టీడీపీ నేతలపై దాడులు చేస్తున్నారు. పక్క రాష్ట్రాల నుంచి గూండాలను తీసుకొచ్చి దాడులకు తెగబడటం దారుణం. భయపడేది లేదు. పులివెందుల సహా అన్నిచోట్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తాం. పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వహిస్తున్నారు. త్వరలో గొడ్డలిపార్టీ క్లోజ్ కావడం ఖాయం.జగన్‌పై ఈడీ వరుస దాడులు, వివేకా హత్యకేసులో వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలట?సవైపు చూపుతుండటంతో ప్యాలెస్ పెద్దలు విలవిలలాడుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని చూస్తుంటే... జగన్ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారు' అని మంత్రి మండిపడ్డారు.

## సంపాదకీయం

# అంతటా హింస ధ్వనే



వాళ్లు అమ్మాయిల్ని కొట్టారు, యువకుల్ని, పిల్లల్ని కొట్టారు. నినాదాలు ఇస్తున్న వారిని, రోడ్ల వెంట నడుస్తున్న వారిని, ఆసుపత్రికి, ఆఫీసుకి వెళుతున్న వాళ్ళని, చట్టాన్ని కాపాడే లాయర్లను కొట్టా రు. రైతులను, చదువు చెప్పే యూనివర్శిటీ ప్రొఫెసర్‌లనూ కొట్టారు, ప్రతిపక్ష పార్టీల వారిని కొట్టారు. లక్షలాది మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులైన అనేక మంది ఎంఎల్‌ఎలను, ఎంపిలను కొట్టారు. అడ్డుకోవడం, ఈడ్చివేయడం, కిందపడేసి నలుగురు కలిసి జుట్టుపట్టి లాక్కు వెళ్లడం పోలీసు వ్యాన్లలోకి విసిరివేయడం, దుస్తులు చించేయడం, నెత్తురు కారేలా విచక్షణారహితంగా కొట్టడం, ఇదంతా ఢిల్లీ నడి వీధులలోనే కొన్నాళ్ళుగా జరుగుతూ ఉంది. చివరికి వాళ్ళు వందలాదిమందిని అరెస్టులు చేశారు. వీరందరినీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిర్బంధ శిబిరాలకు తీసుకువెళ్లారు. అనేక మందిపై కేసులు పెట్టారు. చివరికి తమ వృత్తి ధర్మంలో భాగంగా రిపోర్టు చేయడానికి వచ్చిన జర్నలిస్టులను కూడా విచక్షణారహితంగా కొట్టారు. అరెస్టులు చేశారు. పత్రికా స్వేచ్ఛ అపహాస్యం పాలై, మీడియా రెక్కలు విరుగుతున్నాయి. ఢిల్లీలో జరుగుతున్న ఇలాంటి అనేక ఘటనలను దేశ ప్రజలు నివ్వెరపోయి చూస్తూ ఉన్నారు. భారత దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అనేక అంతర్జాతీయ సంస్థలు పదే పదే హెచ్చరిస్తూ ఉన్నాయి. ఢిల్లీలో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఆందోళనలను రిపోర్టు చేసేందుకు వెళ్ళిన పత్రికా విలేకరులలో కనీసం 37 మంది జర్నలిస్టులను అక్టోబర్ 10, 11 తేదీలలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో మహిళలు కూడా ఉన్నారు. వీళ్లలో కొందరిని తీవ్రంగా కొట్టారు. వారి ఫోన్‌లను, కెమెరాలను లాక్కున్నారు. ఫుటేజ్ డిలీట్ చేయమని ఒత్తిడి చేసారు. బలవంతంగా రోడ్లపై జర్నలిస్టులను ఈడ్చుకుని వెళ్ళారు. న్యూస్ లాండ్రి, స్క్రోల్, బిజినెస్ స్టాండర్డ్, పీక్ న్యూస్, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, నవ భారత్, చివరికి బిబిసి విలేకరులు కూడా నిర్బంధాన్ని ఎదుర్కొన్న వారిలో ఉన్నారు. 'న్యూస్ లాండ్రీ'కి చెందిన అశ్వినే కుమార్ సింగ్, ఆస్తా సవ్యసాచి, అన్మోల్ ప్రీతమ్, 'స్క్రోల్'కు చెందిన ఆయుష్ తివారి తదితరులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకూ నిబంధనలున్నాయి. వారు డ్యూటీలో తప్పనిసరిగా గుర్తింపు బ్యాడ్జిలు, ఖాకీ దుస్తులు ధరించాలి. అతిగా ప్రవర్తించిన, పరిధులను అతిక్రమించిన పోలీసులపైన బాధితులకి ఫిర్యాదు చేసే హక్కు వుంది. కానీ ఇప్పుడు అత్యంత ఆందోళన కలిగిస్తున్న విషయం ఏమిటంటే, నేమ్ ప్లేట్లు లేకుండా, ఖాకీ దుస్తులు వేసుకున్న వ్యక్తులు. నెంబర్ ప్లేట్ లేని వాహనాల్లో నిరసనకారులను కొడుతూ తీసుకు వెడుతున్న వాళ్ళు, తమనితాము పోలీసులమని చెప్పుకుంటూ ఉన్నారు. వీరిలో ఆడ, మగ పేరు లేని పోలీసులు ఉన్నారు. అసలు వీళ్ళు నిజంగా పోలీసులేనా? సరికొత్త ఖాకీ దుస్తులు, లాఠీలతో నిండిన వాహనాలను ఢిల్లీ వీధుల్లో నిరసనకారులు, పత్రికా విలేకరులు పోలీసు అధికారులకు చూపినా, వాళ్ళు ఎందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. మరో ఒక వంక, హిందూ సేన, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ వాళ్ళం మేము, హిందూ మతాన్ని, ధర్మాన్ని రక్షించడానికి వచ్చాం, ఢిల్లీ పోలీసులకు మేము అండగా నిలబడతాం అని బాహాటంగా చెబుతూ వీధుల్లో బృందాలుగా తిరుగుతూ వున్నారు కొందరు. వీరు నిరసన తెలుపుతున్న వాళ్ళపై దాడులు, అమ్మాయిలు, మహిళా విలేకరులపై లైంగిక వేధింపులు చేస్తున్నారు. పోలీసులుతోపాటు తిరుగుతూ, ప్రదర్శనకారులపై దాడులకు దిగుతున్న ఈ వ్యక్తులు ఎవరు? అసలు ఎవరు వీళ్ళని పంపారు? ఎక్కడి నుంచి వచ్చారు? పోలీసుల కళ్ల ముందే ఇదంతా జరిగినా, పోలీసులు వీరిని ఎందుకు ఏమీ అనడం లేదు? అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తించిన ఇలాంటి వాళ్ళలో కొందరిని ప్రజల ఒత్తిడివల్ల అరెస్టు చేసినా, వెంటనే ఎందుకు వదిలేస్తున్నారు? అనే సందేహాలు దేశమంతటా అందరికీ కలుగుతున్నాయి. నీట్ పేపర్ లీక్, ధర్మేంద్ర పధాన్ రాజీనామా చేయాలనీ అంటూ జరిగిన జంతర్ మంతర్ -1, నిరసనల్లో కూడా సాదా దుస్తులు ధరించిన వ్యక్తులు లాఠీలు చేతబట్టి నిరసనకారులపై దాడి చేశారనే ఆరోపణలు వచ్చాయి. పోలీసులు వీళ్ళని స్పాటర్స్ అని, క్రౌడ్ కంట్రోల్ కోసం స్పెషల్ బ్రాంచ్, క్రైమ్ బ్రాంచ్ నుంచి వాళ్ళు వచ్చారని చెప్పారు మొదట. దీనిపై అనేక విమర్శలు వచ్చాక, ఇలాంటి వాళ్ళకు యూనిఫాం మాత్రమే ధరించాలి, సాదా దుస్తులు వద్దు అని ఆదేశాలు ఇచ్చారని అంటారు. అందుకే జన్ జీ తరం వీళ్ళని ఇప్పుడే అమెజాన్ నుండి ఖాకీ దుస్తులు ఆర్డర్ చేసుకుని, వేసుకుని వచ్చారు అని, వర్దీ చోడో, ఆర్ఎస్ఎస్ నిక్కర్ పైనో అంటూ పోలీసులను ఎగతాళి చేసింది. ఏతా వాతా, ఏ వేషాలలో వున్నా, నిరసనలను అణచివేసే ప్రైవేటు మూకలకు ప్రభుత్వం అనేక అధికారాలు ఇచ్చింది అన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లైంగిక దాడులు అమ్మాయిలపైనా, కొందరు అబ్బాయిలపై నా కూడా జరిగాయి. స్త్రీలను కంట్రోల్ చేసేందుకు, భయపెట్టేందుకు, లొంగదీసేందుకు లైంగిక దాడిని ఒక ఆయుధంగా వాడతారు అని మహిళలు ఎప్పటి నుండో చెబుతూనే ఉన్నారు. లైంగిక హింసను లక్ష్యంగా చేసుకుని గ్రోపింగ్, బట్టలు లాగడం, ఫొటోలు, వీడియోలు తీసి డాక్సింగ్ చేయడం, రేప్ బెదిరింపులు, బాహాటంగా చేశారు. జులైలో జరిగిన నీట్ పేపర్ల లీక్ వ్యతిరేక నిరసనల తర్వాత, మహిళా నిరసనకారులపై ఆన్‌లైన్‌లో రేప్ చేస్తామని, చంపుతాం అనే బెదిరింపులు, అసభ్యంగా మార్ఫింగ్ చేసిన ఫొటోలు, అమ్మాయిల చిరునామాలు బయటపెట్టడం వంటివి విస్తృతంగా జరిగాయి. నేహా బోరాను అదుపులోకి తీసుకుంటున్నప్పుడు ఆమె లైంగిక హింస ప్రయోగించడం అన్నది ఇంట్లో ఉండు, వీధుల్లోకి రాకు నువ్వు అని స్త్రీలకు చెప్పే సాధనం కూడా. నేమ్‌ప్లేట్లు లేని మహిళా కానిస్టేబు ల్స్ కూడా లైంగిక హింస చేశారు. అసలు వీళ్ళు నిజమైన పోలీసులా లేక ఏ 'దుర్గా వాహిని' వంటి ఆర్ఎస్ఎస్ మహిళా విభాగాలకు చెందిన వారా అనే అనుమానాలు కూడా ప్రజలలో లేకపోలేదు. ఈ మహిళా కానిస్టేబుల్స్ చాలా మంది రొమ్ములు, ప్రైవేట్ భాగాలపై కొట్టడం, ఊపిరి ఆపడం, బూతులు, రేప్ బెదిరింపులు వంటివి చేశారు. ఛాతీని నొక్కి వెనక్కి నెట్టారని, ఎస్ఎఫ్ఐ వంటి సంఘాలు, మహిళా నిరసనకారులు, జర్నలిస్టులు, న్యాయవాదులపై మగ పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం, గ్రోపింగ్ చేశారని నిరసనకారులు ఫిర్యాదు చేశారు. లైంగిక హింస ప్రయోగించడం అన్నది ఇంట్లో ఉండు, వీధుల్లోకి రాకు నువ్వు అని స్త్రీలకు చెప్పే సాధనం కూడా. నేమ్‌ప్లేట్లు లేని మహిళా కానిస్టేబుల్స్ కూడా లైంగిక హింస చేశారు. అసలు వీళ్ళు నిజమైన పోలీసులా లేక ఏ 'దుర్గా వాహిని' వంటి ఆర్ఎస్ఎస్ మహిళా విభాగాలకు చెందిన వారా అనే అనుమానాలు కూడా ప్రజలలో లేకపోలేదు. ఈ మహిళా కానిస్టేబుల్స్ చాలా మంది రొమ్ములు, ప్రైవేట్ భాగాలపై కొట్టడం, ఊపిరి ఆపడం, బూతులు, రేప్ బెదిరింపులు వంటివి చేశారు. విద్యార్థి సంఘాల నిరసనకారులను, మహిళలను అదుపులోకి తీసుకునేటప్పుడు మగ పోలీసులే కాదు ఆడ పోలీసులు కూడా అనుచితంగా తాకడం, కుర్తా ఎత్తడం వంటి లైంగిక అవమానాలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. పితృస్వామ్యాన్ని, నియంతృత్వాన్ని సమర్థించే ఫాసిస్టు స్త్రీలు కూడా వుంటారన్నది చరిత్రలో రుజువైన సత్యమే. అశోకా రో యోగేంద్ర యాదవ్, ప్రశాంత్ భూషణ్ అదుపులో ఉన్నప్పుడు, ఒక పోలీసు వెనుకనుంచి వాళ్ళని అభ్యంతరకరంగా తాకాడన్న ఆరోపణలు కొన్ని మాధ్యమాల్లో వచ్చాయి.

# పంజాబ్‌లో డ్రగ్ మాఫియా పంజా



పంజాబ్‌లో మాదకద్రవ్యాల పులిపంజా ఎన్నో జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తోంది. యువత దీనికి బానిసై చిత్తయిపోతుండగా, దీనికి వ్యతిరేకంగా ఉద్యమాలు సాగించే సాహసవంతుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రముఖ సామాజిక ఉద్యమనేత పర్వీందర్ సింగ్ ఝోటా మంగళవారం ఉదయం ఒక ఫార్మాసిస్ట్ చేతిలో హత్యకు గురికావడం తీవ్ర సంచలనం కలిగించింది. పర్వీందర్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు అతని తండ్రి ఒప్పుకోలేదు సరికదా, గురువారం రాష్ట్ర వ్యాప్తంగా సంపూర్ణ బంద్‌కు పిలుపు ఇచ్చారు. దాదాపు అన్ని వర్గాల నుంచి ఈ బంద్‌కు పూర్తి మద్దతు లభించింది. కాంగ్రెస్, బిజెపి, శిరోమణి అకాలీదళ్, వారిస్ పంజాబ్ దే వంటి రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, మత సంస్థలు బంద్‌కు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చాయి. పర్వీందర్ సింగ్ గతంలో మాదక ద్రవ్యాల బానిసైనవారే. ఆ వ్యసనాన్ని విడిచిపెట్టి పరివర్తనం చెందారు. మాదక ద్రవ్యాల అక్రమ విక్రయాలను అడ్డుకుంటేనే కానీ యువత బతుకులు బాగుపడవన్న లక్ష్యంతో "ఫోర్స్" అనే సంస్థ ద్వారా ఉద్యమం చేపట్టారు. అక్రమంగా డ్రగ్స్ విక్రయిస్తున్న దృశ్యాలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసి, వాటిని ఫేస్‌బుక్‌లో ప్రసారం చేసేవారు. ఈ విధంగా మంగళవారం ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న సమయం లోనే ఆయన హత్య కూడా రికార్డు కావడం అత్యంత శోచనీయం. పంజాబ్‌లో ఈ సంఘటన ప్రజాగ్రహానికి దారి తీసింది. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మ్యాడ్ సంధు కూడా హత్యకు గురి కావడం వెనుక అంతర్రాష్ట్ర డ్రగ్ మాఫియా హస్తం ఉందని తెలుస్తోంది. ఈ రెండు సంఘటనల్లో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల పాత్ర కనిపిస్తోంది. ఒకవైపు స్థానికంగా మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుండగా, మరోవైపు మాఫియా సిండికేట్లు నిర్భయంగా తమ జూలు విదిల్చి హత్యలకు పాల్పడుతున్నాయి.

దీంతో ప్రజల భద్రత ప్రమాదంలో పడుతోంది. ఈ మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో పోలీసులు కూడా పాత్ర వహించడం, కొందరు పోలీసులు హత్యలకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. కేవలం రెండు వారాల వ్యవధి లోనే తర్న్‌తరన్, అమృత్‌సర్ జిల్లాలో ఇద్దరు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కాల్పులకు గురయ్యారు. పంజాబ్ పోలీస్ కానిస్టేబుల్ కరణ్ దీప్ సింగ్ పెద్ద మొత్తంలో హెరాయిన్‌తో పట్టుబడడం గమనార్హం. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, మాదక ద్రవ్యాల మాఫియా తన కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉంది. కానీ ప్రస్తుత ఆమ్‌ఆద్మీ ప్రభుత్వంపై శాంతిభద్రతల సంరక్షణలో వైఫల్యాలు తీవ్రంగా ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి. 2025లో పంజాబ్ ప్రభుత్వం "యుద్ధ్ నషియాన్ విరుద్ధ్ " అనే ప్రణాళికతో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులు 68,850 మందిని అరెస్టు చేసింది. అలాగే రూ. 319 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. అయితే ఇంతటితో సమస్య తీరిపోలేదు. ముఖ్యంగా యువతలో నిరుద్యోగం తదితర సమస్యలపై నిరాశా నిస్పృహలే మాదక ద్రవ్యాల బానిసత్వానికి దారి తీస్తున్నాయి. రాష్ట్రంలో ఉద్యోగాలు దొరకవని, విదేశాలకు వెళ్లడమే ఏకైక మార్గమన్న అభిప్రాయం ఎక్కువగా ఉంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్ కోసం ఎంతఖర్చయినా వెనుకాడకుండా విదేశాలకు పంపించాలన్న ఆలోచనలో ఉంటున్నారు. ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సర్వేలో 201718 సంవత్సరంలో 10 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు గల పంజాబ్ జనాభాలో 1.28 శాతం మంది ఓపియాయిడ్ మాదక ద్రవ్యాలపై ఆధారపడే స్థితిలో ఉన్నారని తేలింది. ఛండీగఢ్ లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్ సంస్థ సరిహద్దు జిల్లా లకు చెందిన 1527 మందిపై చేసిన అధ్యయనంలో పంజాబ్‌లో మాదక ద్రవ్యాల బానిసలు 15 నుంచి 35 సంవత్సరాల మధ్యవయస్సు వారే అని బయటపడింది. అలాగే గ్రామీణ ప్రాంతానికి చెందిన వారిలో దాదాపు 70 శాతం మంది మత్తుకు చిత్తవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ సంక్షోభం నుంచి యువతను తప్పించడానికి పర్వీందర్ ఝోటా ఉద్యమం సాగించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువతలో చైతన్యం తీసుకు రావడమే కాకుండా, పలు గ్రామ పంచాయితీలతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు చేయించారు. ఇవన్నీ డ్రగ్స్ మాఫియాకు అడ్డంకి కలిగించే చర్యలే. ఈ మాదక ద్రవ్యాల సమస్య అనేది కేవలం ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది అక్రమ ఆర్థిక వ్యవస్థ, గ్యాంగ్‌స్టర్ల నెట్‌వర్క్, సరిహద్దుల మీదుగా స్మగ్లింగ్, ఇవన్నీ టార్గెట్ చేసుకుని సాగించే హత్యలు, ప్రజల భద్రతలో లోపాలు వంటి అనేక తీవ్ర సమస్యలతో ముడిపడి ఉన్న తీవ్ర సామాజిక, చట్టపరమైన సమస్య. దశాబ్దాలుగా అనేక హింసాత్మక సంఘటనలను చూసిన పంజాబ్ మళ్లీ "చిట్టా వే" రోజుల నాటి పరిస్థితులకు వెళ్లకూడదని ప్రజలు ఆశిస్తున్నారు. ఆ రోజుల్లో హెరాయిన్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలు యువతకు సాధారణ అలవాటుగా మారాయి. రానున్న ఎన్నికలు భగవంత్‌మాన్ ప్రభుత్వానికి ఎన్నో సవాళ్లను తీసుకు రానుంది. అందుకనే ఆమ్ ఆద్మీ ప్రభుత్వం మాదక ద్రవ్యాలను అరికట్టడానికి రెండు విధాల ప్రణాళికలను రూపొందించింది. ఈ ప్రణాళిక ఎంతవరకు ఆచరణ లోకి వస్తుందో చెప్పలేం. పర్వీందర్ లాంటి సామాజిక ఉద్యమ నేతలు సాహసించి ప్రజాచైతన్యం రగిలిస్తేనే మాఫియా మహమ్మారిని అడ్డుకోగలుగుతారు. దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించవలసి ఉంది.

# నిరంతర విద్యుత్తు ఏమైపాయె?

**రాష్ట్రంలో విద్యుత్తు కోతలు రైతులను కంటతడి పెట్టిస్తున్నాయి. వ్యవసాయానికి సరిపడా కరెంటు అందడం లేదు. రైతులు సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళనలు చేస్తున్నారు.వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు విద్యుత్తు అంతరాయాలు అదనపు భారంగా మారుతున్నాయి. సెప్టెంబర్, అక్టోబర్‌లో పలు ప్రాంతాల్లో రైతులు నిరసనలకు దిగారు. ఈ పరిస్థితుల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా ఇప్పుడు ఏమైపోయిందన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతున్నది. ప్రభుత్వం చెప్తున్న విద్యుత్తు సరఫరా లెక్కలకు, రైతులు అనుభవిస్తున్న వాస్తవ పరిస్థితులకు మధ్య తేడా ఎందుకు కనిపిస్తున్నది? ఈ ప్రశ్నలకు ప్రభుత్వ పెద్దలు రాజకీయ ఆరోపణలతో ఎదురుదాడికి పాల్పడకుండా వాస్తవాలతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నది.**



రైతుల పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. ఇప్పటికే వర్షాలు సరిగా కురవకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. సరిపడా ఎరువులు దొరకక ఆందోళనలో చిక్కుకున్నారు. ఇటువంటి సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో విద్యుత్తు కోతలు మరో సంక్షోభాన్ని సృష్టించాయి. ఆ సంక్షోభంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కరెంటు ఎప్పు డు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళల్లో పొలాలకు వెళ్లాల్సి రావడం, మోటార్ల వద్ద వేచి ఉండటం, తక్కువ వోల్టేజీతో పంపుసెట్లు దెబ్బతినడం వంటి సమస్యలతో రైతులు నష్టపోతున్నారు. విద్యుత్తు అంతరాయాలతో పంటకు సరైన సమయంలో నీరు అందకపోతే దిగుబడి తగ్గుతుంది. పంట నష్టపోతే దాని ప్రభావం తర్వాతి సాగు పెట్టుబడులపైనా పడుతుంది. విద్యుత్తు కోతల సమస్య సాగుతోనే ఆగిపోదు. చిన్న పరిశ్రమలు, వర్క్‌షాపులు, దుకాణాలు, సేవారంగ సంస్థల పని కూడా విద్యుత్తుపై ఆధారపడుతుంది. కోతల వల్ల ఉత్పత్తి నిలిచిపోతుంది. పనివేళల నష్టం, జనరేటర్ల ఏర్పాటుతో ఖర్చులు పెరుగుతాయి. గృహ వినియోగదారులపై కూడా తీవ్రమైన ప్రభావం పడుతుంది. ప్రజలకు అవసరమైన మేరకు విద్యుత్తును అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చూడాలి. లోటు ఏర్పడితే ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోళ్లు చేయాలి. ఇందుకోసం ప్రణాళికతో పని చేయాలి. బొగ్గు సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలి. ఉత్పత్తి కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలి. ప్రసార, పంపిణీ వ్యవస్థలను పటిష్టం చేయడం కూడా అంతే ముఖ్యం. విద్యుత్తు డిమాండ్ పెరుగుతున్న కొద్దీ ముందస్తు ప్రణాళిక అవసరం పెరుగుతుంది. రాష్ట్రంలో 202425 ఆర్థిక సంవత్సరంలో నమోదైన విద్యుత్తు గరిష్ఠ డిమాండ్ 17,162 మెగావాట్లు కాగా, 202526లో అది 18,548 మెగావాట్లకు చేరింది. అంటే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, కొనుగోళ్లు, సరఫరా వ్యవస్థలను నిరంతరం బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నది. ఏ ప్రాంతంలో ఎంత విద్యుత్తు సరఫరా చేస్తున్నారు? ఎంతసేపు అంతరాయాలు ఏర్పడుతున్నాయి? అందుకు కారణం ఏంటో చెప్పాలి. ఉత్పత్తి తగ్గిందా? స్థానిక లైన్లుట్రాన్స్‌ఫార్మర్లలో సమస్యలు ఏమైనా ఉన్నాయా? ప్రజలకు వెల్లడించాలి. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తును సరఫరా చేసింది. ప్రస్తుత ప్రభుత్వం అదే స్థాయి సేవను కొనసాగించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నది? అంటే సమాధానం లేదు. విద్యుత్తు కొనుగోళ్లకు సంబంధించిన ఒప్పందాలు, ఉత్పత్తి కేంద్రాల పనితీరు, బొగ్గు నిల్వలు, సరఫరా వ్యవస్థలోని బలహీనతలపై శ్వేతపత్రం విడుదల చేయాలి. గత ప్రభుత్వంపై అక్కసుతో అనసవర నిందలు వేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఈ విషయం కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలి. విద్యుత్తు సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం తక్షణ, దీర్ఘకాలిక చర్యలను సమాంతరంగా చేపట్టాలి. ముందుగా వ్యవసాయానికి నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా షెడ్యూల్‌ను గ్రామాల వారీగా ప్రకటించాలి. అనివార్యమైన అంతరాయాలు ఏర్పడితే రైతులకు ముందుగానే సమాచారం అందించాలి. సబ్ స్టేషన్లలో సరఫరా సమయాలను నమోదు చేసి, వాటిని ప్రజలకు అందుబాటులో పెట్టాలి. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తక్కువ వోల్టేజీ సమస్యలను పరిష్కరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పరిశీలించాలి. ఓవర్‌లోడింగ్ ఉన్న ప్రాంతాల్లో అవసరమైన సాంకేతిక మార్పులు చేపట్టాలి. మరమ్మతులు, నిర్వహణను ముందస్తు స్పష్టమైన ప్రణాళిక అమలు చేయాలి. విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల సామర్థ్యం, బొగ్గు సరఫరా, విద్యుత్తు కొనుగోళ్లను సమీక్షిస్తూ నెల ముందుగానే అంచనా వేయాలి. సౌర విద్యుత్తు ఉత్పత్తిని పెంచడంతోపాటు, అవసరమైన చోట నిల్వ సాంకేతికతను అభివృద్ధి చేయడం కూడా దీర్ఘకాలిక పరిష్కారంలో భాగం కావాలి. విద్యుత్తు సంస్థల ఆర్థిక పరిస్థితిని నిర్లక్ష్యం చేయకూడదు. సరఫరా వ్యయం, ఒప్పందాలు, బకాయిలు, రాయితీల చెల్లింపులపై పారదర్శకత అవసరం. విద్యుత్తు నాణ్యత, సరఫరా తగ్గకూడదు. ఉచిత విద్యుత్తు పథకాలు కొనసాగించాలి. అవసరమైన నిధులు, విద్యుత్తు లభ్యతపై ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి. అనుభవ రాహిత్యంతో వ్యవహరిస్తున్న సీఎం భేషజాలకు పోకుండా ప్రజల ఇబ్బందులను పరిష్కరించేలా కృషి చేయాలి. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేవని ప్రభుత్వం బుకాయిస్తున్నది. మరి సబ్‌స్టేషన్ల వద్ద రైతులు ఎందుకు నిరసనలు తెలుపుతున్నారో మంత్రులు వివరించాలి. సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పాలి. ఎక్కడైనా సరఫరా లోపం ఉంటే బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ సాధించిన అభివృద్ధిలో వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు కీలక పాత్ర పోషించాయి. ఆ ప్రగతి కొనసాగాలంటే విద్యుత్తు సరఫరాలో స్థిరత్వం ఉండాలి. ప్రభుత్వం ముందున్న పని ఒక్కటే. విద్యుత్తు సరఫరాపై ప్రకటనలు ఎన్ని చేశారనేది కాదు, ప్రజలకు నాణ్యమైన కరెంటును ఎంత నిరంతరంగా అందించారనేది ముఖ్యం. మాటల కు, చేతలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తేనే విద్యుత్తు కోతల సమస్యకు పరిష్కారం లభిస్తుంది. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేవని ప్రభుత్వం బుకాయిస్తున్నది. మరి సబ్‌స్టేషన్ల వద్ద రైతులు ఎందుకు నిరసనలు తెలుపుతున్నారో మంత్రులు వివరించాలి. సమస్యలను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో చెప్పాలి. ఎక్కడైనా సరఫరా లోపం ఉంటే బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడం ప్రభుత్వ బాధ్యత. తెలంగాణ సాధించిన అభివృద్ధిలో వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు కీలక పాత్ర పోషించాయి.

# శిరివెళ్ళ మండలంలో వైసిపికి భారీ షాక్.

**-కామినేనిపల్లె మాజీ సర్పంచ్ తో పాటు 100 కుటుంబాలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమక్షంలో టిడిపిలో కి చేరిక.**



**శిరివెళ్ళ. (డ్రీమ్ టైమ్స్)**
మండలంపరిధిలోనికామినేనిపల్లె గ్రామంలో మాజీ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి నాయకత్వంలో 100 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.ఈ చేరికలకు ప్రధాన కారణం భూమా కుటుంబంపై వారికి ఉన్న నమ్మకం, మన కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై వారికి కలిగిన విశ్వాసం అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నరసింహారెడ్డిద్వారా రాబోయే రోజుల్లో శిరివెళ్ల మండలంలో మరింతమంది నాయకులు, కార్యకర్తలు మన పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజలకు ఇంకా మంచి చేయాలనే ఉద్దేశంతో మన పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరినీ రాజకీయ నాయకులుగా కాకుండా మా కుటుంబ సభ్యులుగా ఆహ్వానిస్తూ మనీ ఎమ్మెల్యేపేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూమా దగ్గర పాతవారు, కొత్తవారు అనే తేడా లేదు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం ఉంటుంది. అందరినీ సమన్వయం చేసుకుంటూ, కలుపుకొని ముందుకు వెళ్తామని,నామినేషన్ల విషయంలో ఎవరికీ భయం అవసరం లేదు,ఇప్పుడు వైసీపీ నాయకులు నామినేషన్లు వేయనివ్వడం లేదని, తమను భయపెడుతున్నారని ఆరోపణలు చేస్తున్నారు. కానీ ఆళ్లగడ్డలో నిన్న, ఈరోజు వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉంది. ఆ హక్కును గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని ఎమ్మెల్యే తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరగాలని స్పష్టం చేశారు. ఎవరూ భయపడకుండా నామినేషన్లు వేయాలి. ఎన్నికల్లో పోటీ చేయాలి. ప్రజల్లోకి వెళ్లాలి. ప్రజల తీర్పును గౌరవించాలని పేర్కొన్నారు.మీరు నామినేషన్లు వేయండి స్వేచ్ఛగా ప్రజల్లోకి వెళ్లండి. ప్రజల ముందు మీ పాలన గురించి చెప్పండి మేము చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మేము ప్రజలకు వివరిస్తాం. చివరకు ఎవరు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారో ప్రజలే నిర్ణయిస్తారు.అభివృద్ధే మా బలం ప్రజలే మా నమ్మకం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం. వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో చెరువులను నింపేందుకు కృషి చేశాం అని తెలిపిన ఎమ్మెల్యే భూమా తెలిపారు.ప్రజలకు అవసరమైన పనులు చేయడం మా బాధ్యత. అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు వెళ్తున్నాం. అందుకే ఈరోజు ఇతర పార్టీల నుంచి కూడా నాయకులు, కార్యకర్తలు మన పార్టీలోకి వస్తున్నారు.ఒక గ్రామంలో ఎన్నికల్లో మాకు తక్కువ ఓట్లు వచ్చినా, అక్కడి ప్రజలను కానీ, కార్యకర్తలను కానీ మేము దూరం పెట్టం. ప్రజలు మనకు ఓట్లు వేసినా, వేయకపోయినా అందరికీ అభివృద్ధి ఫలాలు అందాలి. అదే మా విధానం.

**గంగుల కుటుంబానికి నా ప్రశ్న.**
ఈరోజు ఆళ్లగడ్డలో వరుసగా జరుగుతున్న చేరికలను చూసి వైసీపీ నాయకులు ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఎందుకు నాయకులు, కార్యకర్తలు తమ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారు? ప్రజలు తమపై నమ్మకం కోల్పోవడానికి కారణాలేమిటి? తమను నమ్ముకున్న కార్యకర్తలకు ఏం చేశామో ఆత్మపరిశీలన చేసుకోవాలి.గంగుల ప్రభాకర్ రెడ్డి , నామినేషన్ల విషయంలో టీడీపీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆ వ్యాఖ్యలను నేను ఖండిస్తున్నాను. ఎన్నికల్లో ఎవరైనా స్వేచ్ఛగా పోటీ చేయవచ్చు. ఎవరి నామినేషన్లకూ అడ్డంకులు ఉండకూడదు. ఆరోపణలు చేయడం కంటే వాస్తవాల ఆధారంగా మాట్లాడటం మంచిది అని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియగతంలో ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలను కూడా ప్రజలు మర్చిపోలేదు. అందుకే ఇప్పుడు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని మేము కోరుకుంటున్నాం.గంగుల విజయేంద్రరెడ్డి కూడా మా పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా నామినేషన్లు వేయాలని సవాళ్లు విసురుతున్నారు. మా నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యనే ఉన్నారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ప్రజల కోసం పోరాడాం. ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. మాకు సమాధానం చెప్పేది మా పని, ప్రజల తీర్పుసేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ మా ఆహ్వానంమేము పార్టీలోకి ఎవరినీ కేవలం సంఖ్య పెంచుకోవడానికి ఆహ్వానించడం లేదు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఉన్నవారిని, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలనుకునేవారిని, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చేవారిని గౌరవంగా ఆహ్వానిస్తున్నాం. ఈరోజు నరసింహారెడ్డి భూమా కుటుంబంపై నమ్మకంతో మన పార్టీలోకి రావడం ఆ విశ్వాసానికి నిదర్శనం. ఆయనతో పాటు వచ్చిన ప్రతి ఒక్కరికీ మా పూర్తి సహకారం ఉంటుంది అని తెలియజేశారు.ఆళ్లగడ్డలో ప్రతిరోజూ ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి రావడం మా బాధ్యతను మరింత పెంచుతోంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధిని కొనసాగిస్తూ ముందుకు వెళ్తాం అని అన్నారు.

# అన్నప్రసాద పథకానికి రూ.6 లక్షల భారీ విరాళం

**తిరుపతికి చెందిన శ్రీమతి జి. శారద ఉదార సహకారం**



**డ్రీమ్ టైమ్స్ । అక్టోబర్ 17, 2026 శ్రీశైలం**
శ్రీశైల క్షేత్రంలో భక్తులకు అన్నప్రసాద వితరణ ద్వారా సేవలందిస్తున్న శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద పథకానికి తిరుపతికి చెందిన శ్రీమతి జి. శారద రూ.6 లక్షల భారీ విరాళాన్ని అందజేశారు. అన్నప్రసాద పథకానికి ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో విరాళం అందించడం విశేషం. భక్తులకు అన్నప్రసాదం అందించే సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ఆమె ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శనివారం (17.10.2026) శ్రీమతి జి. శారద అందించిన రూ.6,00,000 (ఆరు లక్షల రూపాయలు) విరాళాన్ని దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జున రెడ్డికి అందజేశారు. ఈ మొత్తాన్ని దేవస్థానం అన్నప్రసాద వితరణ పథకానికి విరాళంగా సమర్పించారు. అనంతరం దాతకు దేవస్థానం తరఫున తగిన రశీదుతో పాటు ప్రసాదాలను అందజేశారు. శ్రీశైల మహాక్షేత్రాన్ని దర్శించుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. స్వామివారిని, అమ్మవారిని దర్శించుకునే భక్తులకు అన్నప్రసాదం అందించడం దేవస్థానం నిర్వహిస్తున్న ముఖ్యమైన సేవల్లో ఒకటి. ఈ పథకం ద్వారా భక్తులకు అన్నప్రసాద వితరణ కొనసాగుతోంది. ఇటువంటి సేవా కార్యక్రమాలకు భక్తులు, దాతలు అందించే విరాళాలు తోడ్పాటునందిస్తాయి. ఈ నేపథ్యంలో తిరుపతికి చెందిన శ్రీమతి జి. శారద రూ.6 లక్షల విరాళాన్ని అందించడం అన్నప్రసాద పథకానికి తన వంతు సహకారం అందించిన సందర్భంగా నిలిచింది. భక్తులకు అన్నప్రసాదం అందించే సేవలో దాతలు భాగస్వాములు కావడం ద్వారా దేవస్థానం నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఆర్థికంగా తోడ్పాటు లభిస్తుంది. శ్రీశైల క్షేత్రంలో భక్తులకు అందించే అన్నప్రసాద సేవకు విరాళాలు అందించడం ద్వారా దాతలు తమ సహకారాన్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో శ్రీమతి జి. శారద అందించిన రూ.6 లక్షల విరాళం అన్నప్రసాద వితరణ పథకానికి అందించిన గణనీయమైన ఆర్థిక సహకారంగా నిలిచింది.

# నందికొట్కూరులో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్ల జోరు

**-13 వార్డులకు అభ్యర్థుల నామినేషన్లు దాఖలు**



**నందికొట్కూరు, అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీలో వివిధ వార్డులకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 13 వార్డులకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించారు.
2వ వార్డు: బొల్లెద్దుల రాధమ్మ ,4వ వార్డు: జంగ్ రవికుమార్ ,6వ వార్డు: దిల్షద్ ,9వ వార్డు: సువర్ణమ్మ ,10వ వార్డు: షేక్ బాషా ,14వ వార్డు: శబనా ,17వ వార్డు: కొప్పులపల్లి ప్రమీల ,19వ వార్డు: భాగ్యలక్ష్మి ,21వ వార్డు: మొల్ల షబీర భాను ,26వ వార్డు: సునీత ,27వ వార్డు: రామకృష్ణ ,28వ వార్డు: తెలుగు సుజాత 31వ వార్డు: షేక్ ఖాసీం వలి

# మంత్రి టీజీ భరత్‌తో మేయర్ అభ్యర్థి విజయ ప్రత్యూష భేటీ

**-కర్నూలు రాజకీయ పరిస్థితులు, ఎన్నికల ప్రచార వ్యూహాలపై చర్చ**



**కర్నూలు అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా టీడీపీ ప్రకటించిన విజయ ప్రత్యూష మంత్రి టీజీ భరత్‌ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కర్నూలు నగరంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఎన్నికల ప్రచార వ్యూహాలపై ఇరువురూ చర్చించారు. కూటమి అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణ, ప్రచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై సమాలోచనలు జరిపారు. నగరంలో కూటమి బలాన్ని మరింత పెంచుకుంటూ, అన్ని స్థానాల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా సమష్టిగా కృషి చేయాలని చర్చించినట్లు తెలిసింది. ఎన్నికల్లో విజయం సాధించేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి టీజీ భరత్ సూచించారు.

# గుత్తిలో వైఎస్సార్సీపీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకున్న పోలీసులు



**గుత్తి (గుంతకల్లు), అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకుండా టీడీపీకి చెందిన వ్యక్తులు దాడులకు పాల్పడ్డారని సమాచారం తెలుసుకున్న వైఎస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, ఇంచార్జ్ వై. వెంకటరామి రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అభ్యర్థులకు అండగా నిలిచి నామినేషన్లు దాఖలు చేయించేందుకు శనివారం గుత్తికి బయలుదేరారు. అయితే మార్గమధ్యంలో రజపురం గ్రామం వద్ద పోలీసులు వారిని అడ్డుకుని గుత్తి వైపు వెళ్లకుండా నిలిపివేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ప్రతి అభ్యర్థికి ఉందని, నామినేషన్లు దాఖలు చేసుకునే స్వేచ్ఛను ఎవరూ అడ్డుకోకూడదని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. అభ్యర్థులపై జరిగిన దాడులకు బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.వైఎస్సార్సీపీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వైఎస్సార్సీపీ నాయకులు స్పష్టం చేశారు.

## రామగౌని కుటుంబానికే..
## గుంతకల్లు మున్సిపల్ చైర్ పర్సన్ టిడిపి అభ్యర్థిత్వం ఖరారు



**గుంతకల్లు, అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్ప నేపథ్యంలో గుంతకల్లు మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం బిసి మహిళకు కేటాయించిన విషయం అందరికీ తెలిసిందే. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి టిడిపి తరపున మున్సిపల్ చైర్ పర్సన్ స్థానానికి ఎవరికి పేరును ఆ పార్టీ అధిష్టానం ప్రతిపాదిస్తుందో అన్న ఉత్కంఠ గత కొద్దిరోజులుగా కొనసాగింది. ఇందులో ప్రధానంగా పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు స్వయానా బామ్మర్ది అయిన ముష్టూరు భాస్కర్ పెద్ద కోడలు రామోజీ అమూల్య, దివంగత, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కన్న రెండో కోడలు బోయ రాజేశ్వరి, తాజా మాజీ కౌన్సిలర్ ఉడదాల ప్రభాకర్ సతీమణి యశోద ప్రియ, మరో తాజా మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ తన సతీమణి తరపున, మరికొందరు మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం కోసం బీసీ సామాజిక వర్గానికి చెందిన కొందరు టిడిపి ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశీస్సుల కోసం తెగ ఆరాట పడ్డారు. నామినేషన్ల ప్రక్రియ మొదలై 48 గంటలు ముగిసే సమయానికి ఒక వైసీపీ తప్ప టిడిపి తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించలేదు. తీరా రెండో రోజు శనివారం మధ్యాహ్నం నామినేషన్ల గడువు ముగుస్తుందనడంతో ఎట్టకేలకు టిడిపి అధిష్టానం తమ అభ్యర్థిత్వాన్ని మాజీ ఎమ్మెల్యే సాయినాథ్ కోడలు ఎస్. యశోదకు ఖరారు చేసింది. దీంతో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ వర్గీయుల్లోనూ, రామ గౌరి కుటుంబ అభిమానులు శ్రేయోభిలాషుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది.

# నందికొట్కూరులో ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

**-నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**
**-సెక్షన్ 163 బీఎన్ఎస్, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు**
**-అనుమతి లేకుండా సభలు, ఊరేగింపులు, రోడ్‌షోలు నిర్వహించొద్దు**



**నందికొట్కూరు, అక్టోబరు 17(డ్రీమ్ టైమ్స్):**
నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో జరగనున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా సెక్షన్ 163 బీఎన్ఎస్, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని నందికొట్కూరు అర్బన్ సీఐ మురళీధర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నిర్వాహకులు, వారి ప్రతినిధులు బహిరంగ సభలు, ఊరేగింపులు, రోడ్‌షోలు నిర్వహించాలన్నా, మైకులు, లౌడ్‌స్పీకర్లు, డ్రోన్ కెమెరాలను వినియోగించాలన్నా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మున్సిపాలిటీ పరిధిలో కర్రలు, ఆయుధాలు, ఇతర ప్రమాదకర వస్తువులను వెంట తీసుకెళ్లడం, నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది చట్టవిరుద్ధంగా గుమిగూడటంపై నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, సామాజిక వర్గాల నాయకులు, ప్రజలు పోలీసు శాఖ జారీ చేసిన ఉత్తర్వులు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. నందికొట్కూరు పట్టణంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

మార్నింగ్ కాఫీ విత్ హాట్ న్యూస్‌తో...! మీ
డ్రీమ్ టైమ్స్
తెలుగు దిన పత్రిక
DREAM TIMES DAILY NEWS PAPER

## మధ్యప్రదేశ్ సీఎంకు ఏపీ అభివృద్ధిని వివరించిన చంద్రబాబు

**-సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మధ్యప్రదేశ్ సిఎం**

**-అమరావతి నిర్మాణం, రాష్ట్రం లోని అభివృద్ధి కార్యక్రమాలపై వివరించిన చంద్రబాబు**

**-మోహన్ యాదవ్‌కు స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి నారా లోకేశ్**



**అమరావతి,ఏపీ డ్రీమ్ టైమ్స్ ।** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం సహా రాష్ట్రంలో తాము చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చంద్రబాబు, మోహన్ యాదవ్‌కు సమగ్రంగా వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించిన తన విజన్, ప్రణాళికలను ఆయనతో పంచుకున్నారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి సాదర స్వాగతం

అంతకుముందు, ముఖ్యమంత్రి నివాసానికి విచ్చేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో లోకేశ్ కూడా పాల్గొన్నారు. తాను ఇటీవలే పూర్తిచేసిన 'యువగళం' పాదయాత్ర విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆయన మోహన్ యాదవ్‌కు బహూకరించారు. తన పాదయాత్ర అనుభవాలను, ప్రజల నుంచి వచ్చిన స్పందనను, రాష్ట్ర సమస్యలపై తాను చేసిన అధ్యయనాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి లోకేశ్ వివరించారు.

## జగన్ ఒక 'అరుదైన పీస్'..కేసులు తేలేవరకు రాజకీయాలకు దూరంగా ఉండాలి..టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





**నెల్లూరు, ఏపీ బ్యూరో, డ్రీమ్ టైమ్స్ ।** వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయాల్లోనే జగన్ ఒక అరుదైన పీస్ అని వ్యాఖ్యానించారు. ఆయనపై నమోదైన కేసులు తేలేంత వరకు రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఏ ఇతర రాజకీయ నాయకుడిపై లేనన్ని సీబీఐ, ఈడీ కేసులు జగన్‌పై ఉన్నాయని సోమిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల ప్రసాదం కోసం కల్తీ నెయ్యి వాడారని... అది పెద్ద పాపమని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈడీ దర్యాప్తులో వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఈ కేసుల్లో సీబీఐ కోర్టు రోజువారీ విచారణ ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. తండ్రి అధికారాన్ని దుర్వినియోగం చేసి రూ. 43,000 కోట్లు అక్రమ సంపాదన తండ్రి అధికారాన్ని దుర్వినియోగం చేసి రూ. 43,000 కోట్లు అక్రమంగా సంపాదించారనే ఆరోపణలు, కల్తీ నెయ్యి కేసులో రూ. 130 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో రూ. 40 కోట్ల కోణంపై ఈడీ దర్యాప్తు వంటి అంశాలను సోమిరెడ్డి గుర్తు చేశారు. అంతేకాకుండా, రూ. 3,500 కోట్ల నకిలీ మద్యం కుంభకోణం వల్ల 30,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆరోపించారు.

ఎల్‌కే అద్వానీని ఆదర్శంగా తీసుకోవాలన్న సోమిరెడ్డి

బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ, తనపై ఆరోపణలు వచ్చినప్పుడు కేసు తేలే వరకు పార్లమెంటు పదవికి రాజీనామా చేశారని సోమిరెడ్డి ఉదహరించారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే, అదే విధంగా విచారణ ముగిసేంత వరకు రాజకీయాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. కేసుల్లో వందలాది మంది సాక్షులు ఉన్నందున జగన్ రోజూ కోర్టుకు హాజరు కావాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు

## వైఎస్ అవినాశ్ రెడ్డికి నోటీసులు అందించిన పులివెందుల పోలీసులు

**-పులివెందులలోని పార్టీ కార్యాలయంలో నోటీసుల అందజేత**

**-ర్యాలీలు, నిరసనలు నిర్వహించవద్దని నోటీసులో స్పష్టం చేసిన పోలీసులు**

**-స్థానిక ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 144 అమల్లో ఉందన్న పోలీసులు**



**పులివెందుల, కడప, జిల్లా బ్యూరో, డ్రీమ్ టైమ్స్ ।** వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో పులివెందులలో సెక్షన్ 144, పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉన్నాయని, ఈ క్రమంలో ఎలాంటి ర్యాలీలు, సభలు, నిరసనలు చేపట్టవద్దని ఆ నోటీసులో పోలీసులు స్పష్టం చేశారు. శనివారం ఉదయం పులివెందుల టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం రాజు స్థానిక వైసీపీ కార్యాలయంలో అవినాశ్ రెడ్డిని కలిసి ఈ నోటీసును అందజేశారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని పోలీసులు కోరారు. స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా చూడటంలో భాగంగానే ఈ నోటీసులు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని... ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## ఏపీలో మధ్యప్రదేశ్ సీఎం... చంద్రబాబు, పవన్ లతో వేర్వేరుగా భేటీ... పులుల' 'సంరక్షణ', 'అడవి దున్నల' తరలింపుపై ఇరువురి మధ్య చర్చ

**-ఏపీలో పర్యటించిన మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్**

**-సీఎం చంద్రబాబుతో మర్యాద పూర్వకంగా భేటీ**

**-మంగళగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సమావేశం**

**-త్వరలో మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తానని తెలిపిన పవన్ కల్యాణ్**









**విజయవాడ,ఏపీ బ్యూరో, డ్రీమ్ టైమ్స్ ।** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ శనివారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0 కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లతో వేర్వేరుగా సమావేశమయ్యారు.

చంద్రబాబుతో మర్యాద పూర్వకంగా భేటీ...

ముందుగా ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లిన మోహన్ యాదవ్, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం నివాసానికి వచ్చిన ఆయనకు రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. అనంతరం నేతలు కాసేపు ముచ్చటించారు.

పవన్ కల్యాణ్‌తో మోహన్ యాదవ్ సమావేశం...

మంగళగిరి లోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌తో మోహన్ యాదవ్ సమావేశమయ్యారు. ఈ భేటీలో ఏపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, నాగార్జున సాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో పులుల సంరక్షణ చర్యలను బలోపేతం చేయడంపై మాట్లాడారు. అలాగే, జీవ వైవిధ్య పరిరక్షణలో భాగంగా మధ్యప్రదేశ్ నుంచి గౌర్ (అడవి దున్నలు)ను ఎన్ఎస్ఆర్ కు తరలించే ఒప్పందాన్ని వేగవంతం చేయాలని పవన్ కల్యాణ్ కోరారు. ఈ సందర్భంగా త్వరలోనే తాను మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తానని పవన్ తెలిపారు.

మోహన్ యాదవ్‌ను సత్కరించిన పవన్

సమావేశం అనంతరం పవన్ కల్యాణ్.. మోహన్ యాదవ్‌ను ఉప్పాడ పట్టు శాలువాతో సత్కరించి, కొండపల్లి, శ్రీకాళహస్తి కళాకృతులతో పాటు అరకు కాఫీని బహూకరించారు. ప్రతిగా మోహన్ యాదవ్, శ్రీ ఓంకారేశ్వర స్వామి ప్రతిమను, జ్యోతిర్లింగ క్షేత్ర ప్రసాదాన్ని పవన్‌కు అందజేశారు

## మున్సిపల్ ఎన్నికల కోసం టీడీపీ రెండో జాబితా విడుదల..

**-మొత్తం 22 మంది అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించిన పార్టీ**

**-ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల కోసం టీడీపీ నుంచి మరో జాబితా**

**-మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదా పేరు ఖరారు**

**-జాబితాలో 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ అభ్యర్థులు**

**-తొలి జాబితాలో ఇప్పటికే 36 మందిని ప్రకటించిన టీడీపీ**



**అమరావతి,ఏపి బ్యూరో,డ్రీమ్ టైమ్స్ ।** ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ తన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 22 మందితో కూడిన రెండో జాబితాను శనివారం అధికారికంగా విడుదల చేసింది. మచిలీపట్నం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థితో పాటు 21 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చైర్‌పర్సన్ అభ్యర్థుల పేర్లను ఈ జాబితాలో ఖరారు చేసింది. పార్టీ జాతీయ కార్యాలయం నుంచి ఈ ప్రకటన వెలువడింది.

36 మందితో తొలి జాబితాను ప్రకటించిన టీడీపీ..

ఇటీవలే 36 మందితో తొలి జాబితాను ప్రకటించిన టీడీపీ, తాజాగా రెండో జాబితాను విడుదల చేయడంతో ఎన్నికల బరిలో దూకుడు పెంచినట్లయింది. ఈ జాబితాలో కీలకమైన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ అబిదాను ఎంపిక చేసింది. క్షేత్ర స్థాయిలో పార్టీ అభిప్రాయాలు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అభ్యర్థులను ముందుగానే ప్రకటించడం ద్వారా వారికి ప్రచారానికి తగినంత సమయం ఇవ్వడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు టీడీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఈ రెండు జాబితాలతో కలిపి టీడీపీ ఇప్పటివరకు మొత్తం 58 స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించినట్లయింది.

**ఖరారైన అభ్యర్థుల పూర్తి జాబితా:**

మున్సిపల్ కార్పొరేషన్ (1):

మచిలీపట్నం: షేక్ అబ్దుల్ అబిదా

మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీలు (21):

ఆకివీడు: నిలోఫర్ షేక్

బేతంచెర్ల: ఐ. లోకేశ్ గౌడ్

చీరాల: యెరిచర్ల హనీ స్పందన

బుచ్చిరెడ్డిపాలెం: దొడ్ల విజయలక్ష్మి

డోన్: కోట్ల సుజాతమ్మ

గుత్తి: గోవిందరాజులు తమిళ్ సెల్వి

గుంతకల్లు: యశోద

జంగారెడ్డిగూడెం: రొంగల అనుష

కదిరి: షేక్ సమీరా

కళ్యాణదుర్గం: బుట్న లక్ష్మి

కొండపల్లి: కన్నెకంటి అమూల్య

కొవ్వూరు: జొన్నలగడ్డ రాధారాణి

నాయుడుపేట: షకీరా

నందిగామ: శాకమూరి వంశీధర్

నందికొట్కూరు: ఈ.ఎం. సబురున్నిసా

నర్సీపట్నం: చింతకాయల పద్మావతి

ప్రొద్దుటూరు: నంద్యాల రాఘవరెడ్డి

వెంకటగిరి: దొంతు శారద

ఉయ్యూరు: చేదుర్తిపాటి ప్రవీణ్ కుమార్

ఏలేశ్వరం: యార్లగడ్డ అక్షిత

ఎమ్మిగనూరు: మాచాని సునీత

ఈ జాబితాలో మహిళలకు, యువతకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మున్సిపాలిటీలకు అభ్యర్థులను ప్రకటించడం ద్వారా అన్ని ప్రాంతాల్లో ఎన్నికలకు సిద్ధమవుతున్నామనే సంకేతాలను పార్టీ పంపింది. మిగిలిన స్థానాలకు కూడా త్వరలోనే అభ్యర్థులను ఖరారు చేసి, పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచారంలోకి దిగాలని టీడీపీ అధిష్ఠానం భావిస్తోంది

## మిథున్ రెడ్డి కాన్వాయ్‌లో రౌడీషీటర్లు ఉన్నారు... పుంగనూరు ఘటనపై డీఐజీ సంచలన వ్యాఖ్యలు

**-పుంగనూరులో మిథున్ రెడ్డి కాన్వాయ్‌పై దాడి**

**-నామినేషన్ కేంద్రం గేట్లను ఢీకొని లోపలకు వచ్చారన్న డీఐజీ**

**-13 మంది టీడీపీ కార్యకర్తలు గాయపడ్డారని వెల్లడి**



**పుంగనూరు, కర్నూలు, ఏపీ బ్యూరో,డ్రీమ్ టైమ్స్ ।** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల తొలిరోజే పుంగనూరులో చెలరేగిన హింసకు సంబంధించి కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కీలక విషయాలు వెల్లడించారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్‌లోని వాహనాల్లో పలువురు రౌడీషీటర్లు ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. పుంగనూరు, రాయచోటిలో మీడియాతో మాట్లాడిన డీఐజీ, ఘటన వివరాలను తెలిపారు. "ఉదయం 9 గంటలకు ఎంపీ కాన్వాయ్ వచ్చింది. టీడీపీ కార్యకర్తలు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసుల హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా నామినేషన్ కేంద్రం గేట్లను ఢీకొట్టి బలవంతంగా లోపలికి ప్రవేశించారు. ఈ క్రమంలోనే రాళ్ల దాడి, ఘర్షణలు జరిగాయి" అని వివరించారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు డీఎస్పీ ప్రసాద్ గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులు జరపాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాన్వాయ్‌లోని వాహనాల్లో ఉన్న కె. సాయికుమార్ రెడ్డి, కె. జస్వంత్, షేక్ ఇస్మాయిల్, పుట్ట వంశీకృష్ణ వంటి రౌడీషీటర్లు మారణాయుధాలతో దాడి చేశారని డీఐజీ తెలిపారు. రాళ్లదాడి, ఘర్షణలు జరగడంతో పోలీసులు ప్రయత్నించినా పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో డీఎస్పీ ప్రసాద్ గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు చేశారు. ఎస్పీ ధీరజ్ మిథున్ రెడ్డిని వాహనంలో ఎక్కించుకుని సురక్షితంగా పుంగనూరు పట్టణం దాటించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో కారు ఢీకొట్టడంతో కిందపడి గాయపడిన సొహైల్ బాషా, మధు రాయల్, పెద్ద మోహన్ నాయుడు, డీఎస్పీ ప్రసాద్ తదితరుల ఫిర్యాదుతో మూడు కేసులు నమోదు చేశామని తెలిపారు. మొత్తం 13 మంది తెదేపా కార్యకర్తలు గాయపడ్డారని వెల్లడించారు

# బిజినెస్

## స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు

-24 క్యారెట్ల బంగారంపై రూ.220 పెరుగుదల
-రూ.1,47,660కు చేరిన 10 గ్రాముల పసిడి ధర
-22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.200 పైకి
-రూ.1,35,350కు చేరిన 10 గ్రాముల ధర
-కిలో వెండి ధరలో మార్పులేదు
-హైదరాబాద్ బులియన్ మార్కెట్లో తాజా ధరలు
-ప్రాంతాలను బట్టి ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు
-కొనుగోలుదారులు తాజా ధరలను పరిశీలించుకోవాలి



**హైదరాబాద్**

బులియన్ మార్కెట్లో శనివారం బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.220 పెరిగి రూ.1,47,660కు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.200 ఎగబాకి రూ.1,35,350 పలుకుతోంది.

మరోవైపు వెండి ధరలో మార్పు కనిపించలేదు. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.2,40,000 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలను బట్టి బంగారం, వెండి ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు ఉండవచ్చు. కొనుగోలుదారులు ఆభరణాలు కొనుగోలు చేసే ముందు స్థానిక వ్యాపారుల వద్ద తాజా ధరలను తెలుసుకోవడం మంచిది.

## మళ్లీ పెరిగిన ముడిచమురు ధరలు..

### బ్రెంట్ క్రూడ్ ధర ఎంతంటే..!




ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు మళ్లీ పెరిగాయి. సరఫరా సమస్యలు త్వరలో తీరుతాయన్న ఆశలు సన్నగిల్లడంతో బ్రెంట్ క్రూడ్ ధర 110 డాలర్లకు చేరువైంది. కాగా మే నెల తర్వాత ముడిచమురు ధరలు ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ మధ్య దాడులు చమురు సరఫరాపై ఆందోళనలు పెరిగేలా చేస్తున్నాయి.దాంతో ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 109.69 డాలర్లు అయ్యింది. గత ముగింపుతో పోలిస్తే ఇది 3.56 శాతం అధికం. అంతర్జాతీయంగా సరఫరా పరిస్థితులు బలహీనంగా ఉండటంతో ధరలు మరింత పెరుగుతాయన్న అంచనాలు ట్రేడర్లు కొనుగోళ్లపై ఆసక్తి చూపేలా పురికొల్పుతున్నాయి. సౌదీ అరేబియాపై ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారుల క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతున్నాయి. మరోవైపు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు చేసుకుంటున్నాయి. రష్యాలోని ర్యాజాన్ చమురు శుద్ధి కర్మాగారంపై దాడి జరిగినట్లు వచ్చిన వార్తలతో అక్కడ కార్యకలాపాలు నిలిచిపోయినట్లు తెలిసింది. ఈ పరిణామాలు చమురు సరఫరాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. మరోవైపు నవంబర్ 3 ఎన్నికల తర్వాత ఇరాన్‌పై 'మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్' వినియోగించే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోసిపుచ్చలేదని న్యూస్‌మాక్స్ కథనం పేర్కొన్నది. 2026 డిసెంబర్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 90 డాలర్లకు చేరవచ్చని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. గతంలో వేసిన 85 డాలర్ల అంచనాను పెంచింది. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైన ఫిబ్రవరి చివరలో బ్రెంట్ క్రూడ్ ధర సుమారు 70 డాలర్లుగా ఉంది. హర్మూజ్ జలసంధిలో రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో అది 125 డాలర్లకు పైగా దూసుకుపోయింది. ఆ తర్వాత తగ్గిన ధరలు ఇప్పుడు మళ్లీ 110 డాలర్ల స్థాయికి చేరువయ్యాయి.

## దసరా సేల్‌లో ఐఫోన్లపై భారీ రాయితీలు

క్రోమా 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' సేల్ ప్రారంభం
ఐఫోన్ 17 ధర రూ.58,990 నుంచి..
మ్యాక్‌బుక్ ఎయిర్, ఐప్యాడ్‌లపైనా ప్రత్యేక ఆఫర్లు



దసరా పండుగ సందర్భంగా టాటా గ్రూప్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ రిటైల్ సంస్థ క్రోమా 'ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్' సేల్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఆపిల్ పరికరాలపై ప్రత్యేక తగ్గింపులు అందిస్తోంది. ముఖ్యంగా ఐఫోన్ 17 సిరీస్ కొనుగోలుదారులకు ఎక్స్ఛేంజ్ బోనస్, క్యాష్‌బ్యాక్ సదుపాయాలను కల్పిస్తోంది. ఈ ఆఫర్లతో ఐఫోన్‌లను తక్కువ ధరకు కొనుగోలు చేసే అవకాశం వినియోగదారులకు లభించనుంది. సేల్‌లో భాగంగా ఐఫోన్ 17 ప్రారంభ ధర రూ.58,990గా ఉంది. ఐఫోన్ 17 ప్రో ధర రూ.94,490 నుంచి, ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ధర రూ.1,07,990 నుంచి అందుబాటులో ఉన్నట్లు ప్రకటించారు. పాత ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేయడం, వర్తించే క్యాష్‌బ్యాక్ ఆఫర్లను వినియోగించుకోవడం ద్వారా కొనుగోలు ధరలో మరింత తగ్గింపు పొందే అవకాశం ఉంది. ఐఫోన్లతోపాటు ఆపిల్ మ్యాక్‌బుక్ ఎయిర్, ఐప్యాడ్‌లపైనా క్రోమా ప్రత్యేక రాయితీలను అందిస్తోంది. పండుగ సమయంలో కొత్త ఎలక్ట్రానిక్ పరికరాలను కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులను ఆకర్షించడమే ఈ సేల్ లక్ష్యంగా ఉంది. అయితే ఆఫర్లకు సంబంధించిన నిబంధనలు, అర్హతలు, తుది ధరలు మోడల్, ఎక్స్ఛేంజ్ ఫోన్ విలువ, చెల్లింపు విధానాన్ని బట్టి మారవచ్చు. కొనుగోలు చేసే ముందు క్రోమా వద్ద ప్రస్తుత ధరలు, ఆఫర్ల గడువు, నిబంధనలను పరిశీలించడం మంచిది.

## హెడ్ కోచ్ జయవర్ధనేతో బంధానికి తెర..

-కొత్త హెడ్‌కోచ్ కోసం ముంబై ఇండియన్స్ కసరత్తు..!



ముంబై ఇండియన్స్ ఐపీఎల్ ఫ్రాంచైజీ, ఆ ఫ్రాంచైజీ టీమ్ హెడ్ కోచ్ మహేల జయవర్ధనే మధ్య తొమ్మిదేళ్ల బంధానికి తెరపడింది. ఐపీఎల్‌లో ఐదుసార్లు టైటిల్ దక్కించుకున్న ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. జట్టు హెడ్ కోచ్ మహేల జయవర్ధనేతో బంధాన్ని ముగించుకుంది. ఇరుపక్షాలు పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాయి.పోయిన ఐపీఎల్ సీజన్‌లో జట్టు ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో వచ్చే సీజన్‌కు కొత్త కోచ్‌ను నియమించేందుకు ఫ్రాంచైజీ సిద్ధమవుతున్నది. గడిచిన ఐపీఎల్ సీజన్ ముంబై ఇండియన్స్‌కు నిరాశనే మిగిల్చింది. ఆ సీజన్‌లో జట్టు కేవలం నాలుగు గెలుపులతో సరిపెట్టుకుంది. ఆటగాళ్లు గాయాలపాలవడం, కొందరు అందుబాటులో లేకపోవడం, డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలు ఉన్నాయన్న వార్తలు జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపినట్లు కథనాలు వెలువడ్డాయి. కొత్త హెడ్ కోచ్ ఎంపిక కోసం ఫ్రాంచైజీ ఇప్పటికే పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. కాగా ముంబైతో జయవర్ధనే ప్రయాణం 2017లో ప్రారంభమైంది. ఆయన కోచింగ్‌లో జట్టు 2017, 2019, 2020 సీజన్లలో ఐపీఎల్ టైటిళ్లు సాధించింది. దాంతో ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత విజయవంతమైన కోచ్‌లలో ఒకరిగా జయవర్ధనే గుర్తింపు పొందాడు. ముంబైతో తన అనుబంధం పదేళ్లకు పైగా కొనసాగిందని జయవర్ధనే చెప్పాడు. ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది, అభిమానులతో కలిసి ఎన్నో మధుర జ్ఞాపకాలు సృష్టించుకున్నామని తెలిపాడు. తనపై నమ్మకం ఉంచిన నీతా అంబానీ, ఆకాశ్ అంబానీలకు కృతజ్ఞతలు చెప్పాడు. ముంబై ఇండియన్స్‌కు ఆయన అందించిన సేవలను నీతా అంబానీ కూడా ప్రశంసించారు. జయవర్ధనే ఎప్పటికీ తమ 'వన్ ఫ్యామిలీ' లో భాగమేనని పేర్కొన్నారు.

## భారత క్రికెట్‌కు ముత్తూట్ ఫిన్‌కార్ప్ టైటిల్ స్పాన్సర్!

2028 మార్చి 31 వరకు ఒప్పందం అమలు
అంతర్జాతీయ, దేశవాళీ మ్యాచ్‌లకు వర్తింపు
భారత్‌లో జరిగే క్రికెట్ పోటీలకు బ్రాండ్ భాగస్వామ్యం



**న్యూఢిల్లీ:**

భారత క్రికెట్‌కు టైటిల్ స్పాన్సర్‌గా ముత్తూట్ ఫిన్‌కార్ప్ వ్యవహరించనుంది. భారత్‌లో నిర్వహించే అంతర్జాతీయ, దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించిన టైటిల్ స్పాన్సర్ హక్కులను ఆ సంస్థ దక్కించుకుంది. ఈ ఒప్పందం 2028 మార్చి 31 వరకు అమల్లో ఉండనుంది. ఈ భాగస్వామ్యంతో భారత క్రికెట్ పోటీల ద్వారా సంస్థకు తన బ్రాండ్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం లభించనుంది.

**అంతర్జాతీయ, దేశవాళీ మ్యాచ్‌లకు వర్తింపు**

ఈ ఒప్పందం ప్రకారం భారత్‌లో జరిగే అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లతోపాటు దేశవాళీ పోటీలకు కూడా ముత్తూట్ ఫిన్‌కార్ప్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుంది. అంతర్జాతీయ జట్ల మధ్య జరిగే సిరీస్‌లు, దేశవాళీ క్రికెట్ పోటీల ద్వారా సంస్థ బ్రాండ్‌కు ప్రచారం లభించే అవకాశం ఉంది. అయితే ఒప్పంద పరిధిలోకి వచ్చే టోర్నీలు, మ్యాచ్‌ల పూర్తి వివరాలు అధికారిక ప్రకటనల ద్వారా స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**2028 మార్చి 31 వరకు భాగస్వామ్యం**

ముత్తూట్ ఫిన్‌కార్ప్‌తో కుదిరిన స్పాన్సర్‌షిప్ ఒప్పందం 2028 మార్చి 31 వరకు కొనసాగనుంది. ఈ కాలంలో భారత్‌లో నిర్వహించే ఒప్పంద పరిధిలోని మ్యాచ్‌లకు సంస్థ టైటిల్ స్పాన్సర్‌గా ఉంటుంది. ఈ భాగస్వామ్యం ద్వారా క్రికెట్ అభిమానులకు చేరువ కావడంతోపాటు తన వ్యాపార బ్రాండ్ గుర్తింపును మరింత పెంచుకోవాలని సంస్థ భావించే అవకాశం ఉంది.

**క్రికెట్‌తో బ్రాండ్ ప్రచారానికి అవకాశం**

భారత్‌లో క్రికెట్‌కు విస్తృతమైన అభిమాన వర్గం ఉంది. అంతర్జాతీయ మ్యాచ్‌ల నుంచి దేశవాళీ పోటీల వరకు ప్రేక్షకులు ఆసక్తిగా అనుసరిస్తుంటారు. ఈ నేపథ్యంలో క్రికెట్ స్పాన్సర్‌షిప్ సంస్థలకు తమ బ్రాండ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముఖ్యమైన వేదికగా ఉపయోగపడుతుంది. మ్యాచ్‌ల ప్రసారాలు, ప్రచార కార్యక్రమాలు, ఇతర భాగస్వామ్య కార్యకలాపాల ద్వారా బ్రాండ్ గుర్తింపును పెంచుకునే అవకాశం ఉంటుంది.

**ఆర్థిక వివరాలు వెల్లడికావాల్సి ఉంది**

ఈ ఒప్పందానికి సంబంధించిన మొత్తం విలువ, చెల్లింపుల విధానం, ఇతర వాణిజ్య నిబంధనలపై పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. స్పాన్సర్‌షిప్ విలువ, ప్రచార హక్కుల పరిధి వంటి అంశాలు స్పష్టమైన తర్వాత ఒప్పందం వాణిజ్య ప్రాధాన్యంపై మరింత అవగాహన ఏర్పడుతుంది.

మొత్తంగా, భారత క్రికెట్‌కు ముత్తూట్ ఫిన్‌కార్ప్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనున్న ఈ ఒప్పందం సంస్థకు ప్రచార అవకాశాలను కల్పించనుంది. 2028 మార్చి 31 వరకు కొనసాగనున్న ఈ భాగస్వామ్యం భారత్‌లో జరిగే అంతర్జాతీయ, దేశవాళీ క్రికెట్ పోటీలకు వర్తించనుంది.

# స్పోర్ట్స్

## ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్‌గా చామిండ వాస్!

-మునాఫ్ పటేల్ స్థానంలో శ్రీలంక మాజీ బౌలర్ నియామకం
-ఐపీఎల్ కొత్త సీజన్‌కు ఢిల్లీ జట్టు సన్నద్ధం
-టెస్టుల్లో 355 వికెట్లు తీసిన వాస్
-వన్డేల్లో 400 వికెట్లతో అరుదైన ఘనత
-సోషల్ మీడియా వేదికగా నియామకాన్ని ప్రకటించిన ఢిల్లీ క్యాపిటల్స్
-ప్రధాన కోచ్‌గా సౌరవ్ గంగూలీ బాధ్యతలు
-బ్యాటింగ్, సహాయ కోచ్‌గా యువరాజ్ సింగ్
-తొలి ఐపీఎల్ టైటిల్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ గురి



**న్యూఢిల్లీ**

శ్రీలంక మాజీ దిగ్గజ బౌలర్ చామిండ వాస్ మరోసారి క్రికెట్ రంగంలోకి అడుగుపెడుతున్నారు. రాబోయే ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించనున్నారు. గత రెండు సీజన్లుగా ఈ బాధ్యతలు నిర్వహించిన మునాఫ్ పటేల్ స్థానంలో వాస్ నియమితులయ్యారు. కొత్త సీజన్‌కు జట్టును సిద్ధం చేసే క్రమంలో ఢిల్లీ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది.

శ్రీలంక తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో వాస్ విశేషంగా రాణించారు. 111 టెస్టుల్లో 355 వికెట్లు, వన్డేల్లో 400 వికెట్లు సాధించారు. తన అనుభవంతో ఢిల్లీ బౌలింగ్ విభాగాన్ని మరింత పటిష్ఠం చేయడంపై ఆయన దృష్టి సారించనున్నారు. వాస్ నియామకాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా ప్రకటించింది. ప్రపంచకప్ విజేత, శ్రీలంక అత్యుత్తమ బౌలర్లలో ఒకరైన వాస్‌కు స్వాగతం పలుకుతున్నట్లు పేర్కొంది.

ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా సౌరవ్ గంగూలీ, బ్యాటింగ్, సహాయ కోచ్‌గా యువరాజ్ సింగ్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అనుభవజ్ఞులైన మాజీ క్రికెటర్లతో కోచింగ్ బృందాన్ని సిద్ధం చేసుకుంటున్న ఢిల్లీ, ఈసారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

ఐపీఎల్‌లో ఇప్పటివరకు ఢిల్లీ క్యాపిటల్స్ టైటిల్ గెలవలేదు. 2020 సీజన్‌లో మాత్రం ఫైనల్‌కు చేరింది. జీఎంఆర్, జేఎస్‌డబ్ల్యూ గ్రూపుల యాజమాన్యంలో కొనసాగుతున్న ఈ జట్టు, కొత్త కోచింగ్ బృందం మార్గదర్శకత్వంలో ఈసారి ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి.

# ‘ఐ హేట్ మ్యారేజ్’ టీజర్ విడుదల..

## జెన్ జీ ఆలోచనలతో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్!



నేటి తరంలో ప్రేమ, పెళ్లి, కెరీర్ మరియు స్వతంత్ర జీవనంపై యువత ఆలోచనలను ప్రతిబింబిస్తూ తెరకెక్కుతున్న యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ‘ఐ హేట్ మ్యారేజ్’. సుగి విజయ్, జుప్సీ భద్ర జంటగా నటిస్తున్న ఈ చిత్రంతో పరమేశ్ రేణుకుంట్ల దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆర్య సినిమా బ్యానర్‌పై మాదం దయానంద్, కార్తిక్ వెంపటి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ‘అప్పుడే పెళ్లా’ లిరికల్ వీడియో సాంగ్‌కు సోషల్ మీడియాలో భారీ స్పందన లభించడమే కాకుండా ట్రెండింగ్‌లో నిలిచింది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర యూనిట్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసింది.టీజర్ విడుదల సందర్భంగా దర్శకుడు పరమేశ్ రేణుకుంట్ల మాట్లాడుతూ.. “ప్రేమ, పెళ్లి, కెరీర్‌తో పాటు స్వతంత్రంగా జీవించాలనే నేటి జెన్ జెడ్ తరం ఆలోచనలు, భావజాలాన్ని వాస్తవానికి దగ్గరగా చూపించే ప్రయత్నమే ఈ చిత్రం. జీవితంలో యువత ఎదుర్కొనే భావోద్వేగాలు, నిర్ణయాలను సహజంగా ఆవిష్కరించే ప్రయత్నం ఇందులో ఉంటుంది. ప్రతి యువత ఈ సినిమాలోని పాత్రలతో కనెక్ట్ అవుతారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఇదొక చక్కటి అనుభూతిని ఇస్తుంది” అని తెలిపారు. ఈ చిత్రంలో హారిక రాజేందర్, సాహితి కృష్ణ కీలక పాత్రల్లో నటిస్తుండగా, పృథ్వీరాజ్, రవివర్మ అడ్డూరి, ప్రభావతి, ఆశ్రిత వేముగంటి, లోహిత్ కుమార్, బేబి తమోఘ్న, రాధ రాయసం, లక్ష్మి, జాకీర్, విజయ్ కుమార్, దాసరి పద్మ రేఖ, శ్రీదేవి ఆర్రోజు, మెయిల్ రమేష్, అరుణ్ కుమార్ రెడ్డి, ఇందు, అఖండ సుధాకర్ రెడ్డి తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని విజయ్ సి. కుమార్ అందించగా, సంగీతం మరియు పాటలను వరికుప్పల యాదగిరి సమకూర్చారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను ప్రవీణ్ ఇమ్మడి అందించగా, ఎడిటింగ్ బాధ్యతలను ఆవుల వెంకటేష్ నిర్వహించారు. ఆర్ట్ డైరెక్టర్‌గా మోహన్ జల్లా వ్యవహరించగా, అడిషనల్ డైలాగ్స్‌ను శ్రీనివాస్ తేజ అందించారు. అల్లు చాణక్య, రాజ్ కృష్ణ కొరియోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి దయానంద్ మాదం, కార్తిక్ వెంపటి నిర్మాతలుగా వ్యవహరించగా, సంతోష్ రేణికుంట్ల, కాశీగారి కోదండ రామ శర్మ సహ నిర్మాతలుగా ఉన్నారు. రచన, మాటలు, స్క్రీన్‌ప్లే సమకూర్చడంతో పాటు పరమేశ్ రేణుకుంట్ల ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.



# బాలీవుడ్‌లో మరో బంపరాఫర్



దక్షిణాది యువతరంలో మంచి క్రేజ్ సంపాదించుకున్న అచ్చ తెలుగందం శ్రీలీల ఇప్పుడు హిందీలో కూడా వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటున్నది. ప్రస్తుతం కార్తీక్ ఆర్యన్‌తో కలిసి అనురాగ్‌బసు దర్శకత్వంలో ఓ రొమాంటిక్ మ్యూజికల్ డ్రామాలో శ్రీలీల నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ భామ హిందీలో మరో బంపరాఫర్‌ను దక్కించుకుంది.సిద్ధార్థ్ గుప్తా ప్రధాన పాత్రలో రొమాంటిక్ థ్రిల్లర్ చిత్రం తెరకెక్కుతున్నది. దీనికి ఉమేశ్ బిష్ట్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో జాన్వీకపూర్, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా తొలి షెడ్యూల్ శుక్రవారం ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్‌లో ప్రారంభమైంది. ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని సమాచారం. బాలాజీ మోషన్ పిక్చర్స్ పతాకంపై ఏక్తా కపూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలీవుడ్‌లో తొలి చిత్రం రిలీజ్ కాకముందే మరో భారీ ఆఫర్‌తో శ్రీలీల అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది.

# ఆఫర్స్ వస్తున్నా.. కావాలనే ‘నో’ చెబుతున్నా..

సీతారామం, హాయ్ నాన్న లాంటి సూపర్ హిట్లతో జోరుమీదున్న మృణాల్ ఠాకూర్, బ్రేక్ తీసుకున్నారు. ఇండస్ట్రీలో వరుస ఆఫర్లు వస్తున్నా ఆమె కొత్త ప్రాజెక్టులకు సైన్ చేయకపోవడంపై క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ మృణాల్ తీసుకున్న నిర్ణయమేంటి..? హావ్ ఏ లుక్. సీతారామం సినిమాతో ఓవర్‌నైట్‌లో స్టార్‌గా మారిన మృణాల్ ఠాకూర్ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ లాంటి సినిమాలతో బిజీ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు. రీసెంట్ గా అడివి శేష్ తో డెకాయిట్ సినిమాలోనూ నటించారు. డెకాయిట్ రిలీజ్ తరువాత కొత్త సినిమాకు సైన్ చేయలేదు ఈ బ్యూటీ. తాజాగా తన కొత్త ప్రాజెక్టులపై వస్తున్న కామెంట్స్ మీద స్పందించిన మృణాల్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. పేరు కోసమో, నెంబర్ కోసమో హడావుడిగా సినిమాలు చేయడం తనకు ఇష్టం లేదన్నారు. తాను నటించే ప్రతి సినిమా అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉండాలిని, అదే టైమ్‌లో తనకు కూడా నటిగా శాటిస్ఫాక్షన్ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం తన వద్దకు వస్తున్న కథలు తనకు అంతగా కనెక్ట్ కాకపోవడం వలనే కొత్త చిత్రాలకు సైన్ చేయలేదన్నారు. ఒక సినిమా కోసం సెట్స్‌లో సుదీర్ఘ కాలం గడపాల్సి ఉంటుందని, అలాంటప్పుడు పూర్తి డెడికేషన్‌తో పనిచేసేందుకు బలమైన కథాంశాలు అవసరమన్నారు. నెంబర్ గేమ్ కోసం సినిమాలు చేయనని క్వాలిటీనే ఫస్ట్ ప్రియారిటీ అని కుండబద్దలు కొట్టేశారు. భవిష్యత్తులో కూడా కేవలం తన నటనకు స్కోప్ ఉన్న పాత్రలనే ఎంచుకుంటానని క్లారిటీ ఇచ్చారు మృణాల్. తన నెక్ట్స్ సినిమాలకు సంబంధించిన ఎలాంటి అప్‌డేట్ ఉన్నా తానే అధికారికంగా వెల్లడిస్తానని, రూమర్స్‌ను నమ్మవద్దని కోరారు.

# దుల్కర్ సల్మాన్ ‘ఆకాశంలో ఒక తార’ టీజర్ రిలీజ్!




యువ నటుడు దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్/డ్రామా చిత్రం ‘ఆకాశంలో ఒక తార’ . పవన్ సాధినేని దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. చదువంటే ఇష్టమున్న ఒక అమ్మాయి పల్లెటూరి నేల నుంచి మొదలై ఏకంగా అంతరిక్షం వరకు సాగే ఒక అద్భుతమైన భావోద్వేగ ప్రయాణంగా ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది.ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన సాత్విక నటిస్తుండగా, శృతి హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ అందిస్తున్న సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. విభిన్నమైన కథాంశంతో, అద్భుతమైన విజువల్స్ తో రూపొందుతున్న ఈ టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది.



# కత్తి పట్టిన సీతగా సాయి పల్లవి..

## అదరగొడుతున్న ‘రామాయణం’ కొత్త ప్రోమో!



నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం ‘రామాయణం’ తాలూకు కొత్త ప్రోమో ప్రస్తుతం సినిమా వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో సీతాదేవిగా నటిస్తున్న సాయి పల్లవి చేతిలో కత్తితో యోధురాలి రూపంలో కనిపించిన విజువల్స్ అందరినీ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా సినిమాలలో సీతాదేవి పాత్రను కేవలం బాధ్యతాయుతమైన భార్యగా మాత్రమే చూపించడం ఆనవాయితీగా వస్తుండగా, ఈ చిత్రంలో ఆమెలోని ధైర్యసాహసాలు, యోధురాలి కోణాన్ని ఆవిష్కరించేలా మేకర్స్ ఈ ప్రోమోను రూపొందించారు.ఈ విజువల్ వండర్ సినిమాకు సంబంధించిన ఈ కొత్త ప్రోమో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. రణబీర్ కపూర్ రాముడిగా, యష్ రావణాసురుడిగా, సాయి పల్లవి సీతాదేవిగా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్, హన్స్ జిమ్మర్ సంగీతం అందిస్తున్నారు. నవంబర్ 5న దీపావళి కానుకగా ఈ చిత్ర మొదటి భాగం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# డేంజర్ జోన్‌లో మిల్కీ బ్యూటీ కెరీర్..

## -అది తప్ప మరో ఆప్షన్ కనిపించట్లేదా..?

తన కెరీర్‌ను కాపాడుకోవాలంటే బోల్డ్ స్టెప్ తీసుకోక తప్పదని మిల్కీ బ్యూటీ తమన్నా గట్టిగా డిసైడ్ అయిపోయారా..? అందుకే తన 18 ఏళ్ళ ప్రయాణంలో ఎన్నడూ లేనంతగా వరుసపెట్టి బోల్డ్ సినిమాలను ఓకే చేస్తున్నారా..? రాగిణి ఎంఎంఎస్ 3 సినిమానే ఎక్స్‌ట్రీమ్ అనుకుంటే.. దాన్ని మించిన మరో డర్టీ పిక్చర్‌లో తమన్నా నటించబోతున్నారా..? అసలు మిల్కీ బ్యూటీ ప్లాన్ ఏంటి..? ఇండస్ట్రీకి వచ్చాక దాదాపు 18 ఏళ్ళ పాటు నో కిస్సింగ్ పాలసీ ఫాలో అయ్యారు తమన్నా. కానీ తన రూట్ పూర్తిగా మార్చేశారిప్పుడు. ఆ మధ్య వచ్చిన లస్ట్ స్టోరీస్ 2 వెబ్ సిరీస్‌లో పాత రూల్స్ అన్నీ పక్కనపెట్టి లిప్‌లాక్ సీన్స్‌తో పాటు ఇంటిమేట్ సీన్స్‌లో నటించి అందరికీ షాక్ ఇచ్చారు. అదే బాటలో వెళ్తూ రాగిణి ఎంఎంఎస్ 3 లాంటి పక్కా బోల్డ్ అండ్ హారర్ సినిమాలో నటిస్తున్నారు. రాగిణి ఎంఎంఎస్ ఫ్రాంచైజీలోనే ఇంటిమేట్ సీన్స్‌కు ఏమాత్రం కొదవ ఉండదు.. పార్ట్ 3లోనూ తమన్నా గ్లామరస్‌గా కనిపించబోతున్నారని తెలుస్తుంది. ఇది సెట్స్‌పై ఉండగానే ది డర్టీ పిక్చర్ 2లోనూ హీరోయిన్‌గా తమన్నాని తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. విశేషం ఏంటంటే ఈ రెండు బోల్డ్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నది ఏక్తా కపూరే. మొత్తానికి కెరీర్‌లో ఖాళీ అనే పదమే లేకుండా ఎలాగోలా బిజీగా ఉండటమే లక్ష్యంగా మిల్కీ బ్యూటీ అడుగులేస్తున్నారు. కుదిరితే హీరోయిన్ ఆఫర్స్, లేదంటే క్రేజీ స్పెషల్ సాంగ్స్, అదీ కాకపోతే ఓటీటీ వెబ్ సిరీస్‌లు, ఇవేవీ కాదంటే ఇలాంటి బోల్డ్ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. ఏదేమైనా 35 దాటాక తమన్నా గేర్ మార్చి వరుస ఆఫర్లతో ఇండస్ట్రీని షేక్ చేస్తుండటం విశేషం.

Printer. Publisher and owned by Dr k Soumya, and printed it kalanjali offset printers, shop no.23, sowjanya complex, N.K road , Srinivas Nagar, nandyal-518501 shop no 7, Sai revenue complex, mro office complex, nandyal town -518501 nandyal district (AP) editor: Dr k Sowmya. Email: editor@dream Times.in, editor@dream Times.co.in, cell:8500066609,RNI NO:APTEL 2021/81831